నవతెలంగాణ
మహబూబ్‌నగర్
సోమవారం | జూన్ 03, 2024 | www.navatelangana.com

పిడుగు పడి మేకలు, గొర్రెలు మృతి

నవ తెలంగాణ- మిడ్జిల్

పిడుగు పడి నాలుగు మేకలు, మూడు గొర్లు మృతి చెందిన సంఘటన మిడ్జిల్ మండలంలోని వేములలో ఆదివారం చోటుచేసుకున్నది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని వల్లభ రావు పల్లి గ్రామానికి చెందిన ఏదుల బాల స్వామి వేముల గ్రామ సేవలోకి మేత మేయడానికి తీసుకెళ్లగా సాయంత్రం ఉరుముల మెరుపులతో కూడిన వర్షం వచ్చింది. దీంతో వేముల గ్రామ శివారులో పిడుగు పడి నాలుగు మేకలు, మూడు గొర్రెలు మృతి చెందినట్లు తెలిపారు. గొర్రెల కాపరని ప్రభుత్వ పరంగా ఆదుకోవాలని వల్లభరావుపల్లి మాజీ సర్పంచ్ నాగమ్మ ప్రభుత్వాన్ని కోరారు.



సంఘటన స్థలానికి వేముల గ్రామ సర్పంచ్ జంగయ్య చేరుకొని మండల అధికారులకు సమాచారాన్ని అందించారు. వెటర్నరీ డాక్టర్ శ్రావణి జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్లి గొర్ల గొర్ల కాపరిని ఆదుకునే విధంగా కృషి చేస్తాను అని తెలిపారు.

క్రీడలతో మానసిక ఉల్లాసం

నవతలంగాణ- రాజాపూర్



నవ సమాజానికి క్రీడలతో ఎంతో ప్రోత్సాహాన్ని ఇస్తాయని ప్రతి ఒక్కరు చదువుతో పాటు క్రీడలను కూడా ప్రోత్సహిస్తూ, క్రీడలు మానసిక ఉల్లా సానికి తోడ్పాటు పడతాయని బీఆర్ఎస్ యువనేత అభిమన్యు రెడ్డి అన్నారు. రాజాపూర్ మండలంలోని మల్లెపల్లి గ్రామంలో అభిమన్యు యువసేన గ్రామ క్రీడాకారుల ఆధ్వర్యంలో గ్రామ స్థాయి క్రికెట్ టోర్నమెంట్‌ను అభిమన్యు యువసేన మండల్ అధ్యక్షులు రామకృష్ణ ప్రారంభించారు. కీడలు మానసిక ఉల్లాసానికి తోడ్పాటు పడతాయని ,క్రీడాకారుల నైపుణ్యాలను పెంపొందిస్తాయని ఆయన తెలుపారు.

నవీన్ కుమార్ రెడ్డిని కలిసిన బాలనగర్ బీఆర్ఎస్ నాయకులు

నవతెలంగాణ- బాలానగర్



మహబూబ్‌నగర్ జిల్లా ఎమ్మెల్సీ ఉప ఎన్నికలలో బీఆర్ఎస్ అభ్యర్థి నవీన్ కుమార్ రెడ్డి 111 ఓట్ల మెజార్టీతో గెలిచారు. ఆదివారం బాలానగర్ మండల బీఆర్ఎస్ నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. మహబూబ్ నగర్ ఎమ్మెల్సీ కోట స్థానిక సంస్థల ఉప ఎన్నికల్లో బీఆర్ ఎస్ అభ్యర్థి ఎం నవీన్ రెడ్డి విజయం సాధించిన సందర్భంగా వారిని కలిసి శుభాకాంక్షలు తెలిపిన బాలానగర్ మండల పార్టీ అధ్యక్షులు పి శ్రీనివాస్ రావు,అప్పాజీపల్లి మాజీ సర్పంచ్ బాలు నాయక్, తిరుపతి నాయక్, వాయుకుంట మాజీ సర్పంచ్ మంజు నాయక్, గోపి నాయక్ పాల్గొన్నారు.

బీఆర్ ఎస్ నాయకులు సంబరాలు



మిడ్జిల్ : ఉమ్మడి పాలమూరు జిల్లా ఎమ్మెల్సీ ఎన్నికల బీఆర్ఎస్ అభ్యర్థి నవీన్ కుమార్ రెడ్డి గెలుపు సందర్భంగా ఆదివారం మండల కేంద్రంలో జడ్చర్ల కల్వకుర్తి ప్రధాన రహదారిపై బాణాసంచా కాల్చి ఘనంగా సంబరాలు చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ సుదర్శన్ ,జిల్లా నాయకులు సుధా బాల్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు పాండు,చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, బాలు, మాట్లాడుతూ మొన్న జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలకు మాయ మాటలు చెప్పి అధికారం లోకి వచ్చి ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయలేక కాంగ్రెస్ పార్టీ బొక్కబోర్లా పడిందని తెలిపారు..సొంత జిల్లాలో ముఖ్య మంత్రి ఒక ఎమ్మెల్సీని గెలిపించుకోలేక పోయారని విమర్శించారు. కార్యక్రమంలో మండల నాయకులు ప్రతాప్ రెడ్డి సుకుమార్,అయ్యప్పరెడ్డి జగన్ గౌడ్,శ్రీనివాసులు,ప్రదీప్‌రెడ్డి,పద్మమల్లయ్య,భాస్కర్ చారి రాఘవేందర్, జగన్ గౌడ్,విజయ్‌నాయక్, రాఘవేందర్ గౌడ్ భద్రయ్య, రామకృష్ణ, రవీంద్ర, నర్సింహా, రవీందర్ రెడ్డి గోపాల్,శేఖర్,సురేష్, బాలయ్య ,శ్రీశైలం, దానయ్య రాఘవేందర్,ఆంజనేయులు, జంగయ్య,శ్రీశైలం, రమేష్, లింగమయ్య, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

సీఎం రేవంత్ రెడ్డికి షాక్

- మహబూబ్‌నగర్ ఎమ్మెల్సీ ఉపఎన్నికలో బీఆర్ఎస్ ఘన విజయం

నవతెలంగాణ మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

మహబూబ్‌నగర్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఉపఎన్నికలో బీఆర్ఎస్ ఘన విజయం సాధించింది. పార్టీ అభ్యర్థి నవీన్‌కుమార్ రెడ్డి 111 ఓట్ల మెజార్టీతో విజదుందుభి మోగించారు. మొదటి ప్రాధాన్యత ఓట్లతోనే ఆయన గెలుపొందడం విశేషం. దీంతో సొంత జిల్లాలో సీఎం రేవంత్ రెడ్డికి భారీ ఎదురుదెబ్బ తగిలినట్లయింది.తిరిగి తమ స్థానాన్ని నిలబెట్టుకోవడంతో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున సంబురాలు చేసుకుంటున్నారు. మొత్తం 1,437 ఓట్లు పోలవగా అందులో 21 ఓట్లు చెల్లనివిగా నిర్ధారించారు. మిగిలిన 1,416 ఓట్లలో బీఆర్ఎస్‌కు 763, కాంగ్రెస్ అభ్యర్థికి 652 ఓట్లు వచ్చాయి. స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసిన సుదర్శన్ గౌడ్ కు ఒక ఓటు వచ్చింది. 21 ఓట్లు చెల్లకుండా పోయాయి. ఉమ్మడి జిల్లా స్థానిక ప్రజాప్రతినిధుల ఎమ్మెల్సీగా ఉన్న కసిరెడ్డి నారాయణరెడ్డి గత నవంబర్‌లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ మారడం. కల్వకుర్తి ఎమ్మెల్యేగా గెలుపొందడంతో ఈ స్థానం ఖాళీ అయ్యింది. దీంతో మార్చి 28న ఎన్నికలు నిర్వహించారు. బీఆర్ఎస్ తరఫున నవీన్‌కుమార్ రెడ్డి పోటీ చేయగా, కాంగ్రెస్ పార్టీ నుంచి మన్నె జీవన్ రెడ్డి, స్వతంత్ర అభ్యర్థిగా సుదర్శన్‌గౌడ్ బరిలో నిలిచారు. ఈ పోటీకి బీజేపీ దూరంగా ఉన్నది. మొత్తం 1437 మంది ఓటుహక్కు వినియోగించుకోగా, ఇద్దరు ఎంపీటీసీలు ఓటింగ్‌కు దూరంగా ఉన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎమ్మెల్సీ ఎన్నికలను అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్నప్పటికీ స్థానిక ప్రజాప్రతినిధుల సంఖ్య టిఆర్ఎస్ వైపు అధికంగా ఉండడం చేత ఓటమి చవిచూడాల్సి వచ్చింది.

సొంత జిల్లాలో రేవంత్ రెడ్డికి షాక్

మహబూబ్‌నగర్ జిల్లా నుండి ఎమ్మెల్యేగా గెలిచి ముఖ్యమంత్రి అయిన రేవంత్ రెడ్డికి ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిగ్ షాక్ తగిలింది. మన్న జీవన్ రెడ్డి గెలుపు కోసం రేవంత్ రెడ్డి వ్యూహరచన చేశారు. ఇక్కడ ఎమ్మెల్సీగా గెలిపించి తన సత్తా చాటాలని అనుకున్నాడు. అయితే కాంగ్రెస్‌కు స్థానిక ప్రజాప్రతినిధుల ఓట్లు తక్కువగా ఉన్నప్పటికీ ఆయన రాజకీయ చతురత ప్రదర్శించి గెలిపించుకోవాలని కలలుదున్నాడు. ఎన్ని వ్యూహాలు ప్రతి వ్యూహాలు పన్నిన ఇక్కడ బీఆర్ఎస్ అభ్యర్థి నవీన్ కుమార్ రెడ్డి గెలుపొందారు. అధికారం కోల్పోయిన తర్వాత మొదటి గెలుపు పాలమూరు నుండి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మాజీ మంత్రి రెండు పర్యాయాలు దశాబ్ద కాలం పాటు తెలంగాణలో బీఆర్ఎస్ అధికారంలో కొనసాగింది. దేశమే నివ్వెరపోయేలా సంక్షేమ పథకాల అమలు చేసింది. ప్రజలు మార్పు కోరుకోవడం తో 2024లో అధికారాన్ని కోల్పోయాం.అధికారం కోల్పోయిన తర్వాత రాష్ట్రంలో జరిగిన మొదటి ఎన్నికలో ఎమ్మెల్సీగా నవీన్ కుమార్ రెడ్డి గెలవడం శుభసూచకం. ఈ గెలుపును తెలంగాణ అమరులకు అంకితం చేస్తున్నాం. తెలంగాణ ఏర్పాటు కోసం నాడు ఎంపీగా కేసీఆర్ ను గెలిపిస్తే నేడు ఆయన నిలబెట్టిన ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డిని గెలిపించడం నిజంగా కేసీఆర్‌ను గౌరవించినట్లే. ఇకనుండి రాష్ట్రంలో జరిగే ఎన్నికలు ఏవైనా గెలుపు బీఆర్ఎస్ అవుతుంది.



మహబూబ్‌నగర్‌లో ఓట్ల లెక్కింపు కేంద్రంలో బీఆర్ఎస్ నాయకులు హాజరు

మహబూబ్‌నగర్ జిల్లా నుండి ఎమ్మెల్యేగా గెలిచి ముఖ్యమంత్రి అయిన రేవంత్ రెడ్డికి ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిగ్ షాక్ తగిలింది. మన్న జీవన్ రెడ్డి గెలుపు కోసం రేవంత్ రెడ్డి వ్యూహరచన చేశారు. ఉమ్మడి జిల్లా స్థానిక ప్రజాప్రతినిధుల ఎమ్మెల్సీగా ఉన్న కసిరెడ్డి నారాయణరెడ్డి గత నవంబర్‌లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ మారడం. కల్వకుర్తి ఎమ్మెల్యేగా గెలుపొందడంతో ఈ స్థానం ఖాళీ అయ్యింది. దీంతో మార్చి 28న ఎన్నికలు నిర్వహించారు.బీఆర్ఎస్ తరఫున నవీన్‌కుమార్ రెడ్డి పోటీ చేయగా, కాంగ్రెస్ పార్టీ నుంచి మన్నె జీవన్ రెడ్డి, స్వతంత్ర అభ్యర్థిగా సుదర్శన్‌గౌడ్ బరిలో నిలిచారు.ఎన్ని వ్యూహాలు ప్రతి వ్యూహాలు పన్నిన ఇక్కడ బీఆర్ఎస్ అభ్యర్థి నవీన్ కుమార్ రెడ్డి గెలుపొందారు.

ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి విజయం



మహబూబ్ నగర్ : మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లా స్థానిక సంస్థల ఎన్నికలలో బీఆర్ఎస్ అభ్యర్థి నవీన్ రెడ్డి 111 ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని బాలరాజ్ జూనియర్ కళాశాలలో ఓట్ల లెక్కింపు జరిగింది. ఎన్నికల అధికారులు ఐదు టేబుల్స్ ఏర్పాటు చేసి ప్రాధాన్యత ఓట్లను లెక్కించారు. ఉమ్మడి జిల్లా మొత్తం 1432 ఓట్లకు గత నెలలో జిల్లాలోని ఎంపీటీసీలు జడ్పిటిసిలు మున్సిపల్ కౌన్సిలర్లు ఎమ్మెల్యేలు ఎంపీలు ఓట్లు వేశారు. ఎన్నికలు పూర్తికాగాని ఆదివారం ఓట్ల లెక్కింపు జరిగింది. టిఆర్ఎస్ అభ్యర్థి నవీన్ రెడ్డికి 763 ఓట్లు, కాంగ్రెస్ అభ్యర్థి జీవన్ రెడ్డి 652, స్వతంత్ర అభ్యర్థికి ఒక ఓటు రాగా 21 ఓట్లు చల్లకుండా పోయినాయి. ఎన్నికల ప్రచారంలో భాగంగా టిఆర్ఎస్ ఓటర్లను గోవాలో క్యాంపు నిర్వహించారు. ఓటర్లకు బంగారు, నగదు భారీ ఎత్తున ఇద్దరు అభ్యర్థులు ఇచ్చినట్లు అప్పట్లో వార్తలు వచ్చాయి. ముఖ్యమంత్రి సొంత జిల్లా కావడంతో కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ఎంతో పట్టుదలతో కృషిచేసిన 800 ఓట్లు టిఆర్ఎస్ పార్టీకి చెందిన కావడంతో వాళ్ల గెలుపు సునాయాసం అయింది. 4తేదీన పార్లమెంటు ఫలితాలు వస్తున్న నేపథ్యంలో శనివారం విడుదలైన ఎగ్జిట్ పోల్స్ లో తెలంగాణలో ఒక్క సీటు మాత్రమే గెలుస్తాదని అంచనాలు రావడం నేడు ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలలో అభ్యర్థి గెలవడంతో టిఆర్ఎస్ కు కొంత జీవం పోసినట్టు అయిందని రాజకీయ విశ్లేషకులు తమ అభిప్రాయం వ్యక్తం చేశారు.

ఘనంగా తెలంగాణ దశాబ్ది ఉత్సవాలు

- పాలకులం కాదు సేవకులం అంటున్న నాయకులు
- ఉద్యమ కారులను గౌరవించి...అమరుల త్యాగాలను కీర్తిస్తూ...
- అభివృద్ధిని పట్టాలు ఎక్కిస్తామంటూ భరోసా ఇస్తున్న కలెక్టర్లు

తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన మహబూబ్‌నగర్ జిల్లా అభివృద్ధిలో పరుగులు పెడుతుంది. అమరుల త్యాగాల ఫలితంగా ఏర్పడిన స్వరాష్ట్రంలో వారి ఆశయాలను నెరవేర్చే విధంగా ప్రయత్నిస్తున్నాం. అభివృద్ధిని పట్టాలెక్కిస్తూ... జిల్లాలో సాగు, తాగునీటి సమస్య తలెత్తకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నాం. కొత్తగా జిల్లాలు, మండలాలు ఏర్పడటంతో మనకు పాలన దగ్గరయ్యింది. ఏ చిన్న సమస్య అయినా పరిష్కారం చేస్తూ... ప్రజలకు సేవలు అందిస్తున్నాం అంటూ మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టర్ జివి రవినాయక్, నాగర్‌కర్నూల్ కలెక్టర్ పి. ఉదయ్ కుమార్, వనపర్తి కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్, గద్వాల జిల్లా కలెక్టర్ సంతోష్‌కుమార్, నారాయణపేట కలెక్టర్ కోయ శ్రీహర్ష అన్నారు. కలెక్టర్ కార్యాలయాల పోలీసు ఫేరేడ్ గ్రౌండ్‌లో జెండావిష్కరణ చేశారు. అనంతరం తెలంగాణ తొలి, మలిదశ ఉద్యమంలో ప్రాణాలు అర్పించిన వారికి ఘన నివాళ్లు అర్పించారు.అందుకు పోలీసుల చేత గౌరవ వందనం స్వీకరించారు. ఈసందర్భంగా అనేక కార్యక్రమాలు నిర్వహించారు. తెలంగాణ మహోద్యమంలో పాల్గొన్న ప్రతి ఒకరికి అబినందనలు తెలిపారు. తెలంగాణప్రజల ఆశలుఆకాంక్షల అమలుకోసం ప్రజాప్రతినిధులు కంకణ బద్దులై అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందని వారు పిలుపునిచ్చారు.

నవతెలంగాణ - మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి



వనపర్తి కార్యాలయంలో కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ..

నవతెలంగాణ- మహబూబ్ నగర్ ప్రాంతీయ ప్రతినిధి

తెలంగాణ రైతులు దేశానికే ఆదర్శంగా ఉండేలా రాష్ట్ర ప్రభుత్వం సరికొత్త ప్రణాళికలను రూపొందిస్తోంది, రైతుల సంక్షేమానికి, వ్యవసాయ పురోగతికి అవసరమైన కార్యాచరణ ప్రణాళికను అమలు చేస్తూ రైతు భరోసా, రైతుల రుణమాఫీ పథకాల అమలుతో పాటు వ్యవసాయ కమిషన్ ఏర్పాటు దిశగా ప్రయత్నాలు ప్రారంభించిందని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ పి ఉదయ్ కుమార్ అన్నారు.తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలు ఆదివారం నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని పోలీస్ పీరియడ్ గ్రౌండ్ మైదానంలో ఘనంగా నిర్వహించారు. జిల్లా కలెక్టర్ ఉదయ్ కుమార్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. అంతకుముందు పోలీసుల గౌరవ వందనం స్వీకరించి, అమరవీరుల స్థూపం వద్ద నివాళులు అర్పించారు.ఈసందర్భంగా ముఖ్యఅతిథి కలెక్టర్ ఉదయ్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ ప్రజల ఆశలు, ఆకాంక్షలకు అనుగుణంగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్రంలో దశాబ్ది ఉత్సవ వేడుకలు జరుపుకుంటున్న శుభ సందర్భంగా విచ్చేసిన ప్రజా ప్రతినిధులకు, ప్రజలకు, ఇతర ప్రముఖులకు, జిల్లా అధికారులకు, అనధికారులకు, పత్రికా విలేఖరులకు,ఎలక్ట్రానిక్ మీడియా సిబ్బందికి కలెక్టర్ హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం కలెక్టర్, స్థానిక ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి,తెలకపల్లి మండలం పెద్దపల్లి గ్రామానికి చెందిన అమరుడైన జంగం శంకర్ కుటుంబ సభ్యులను కలెక్టర్, ఎస్పీ,ఎమ్మెల్యే,అధికారులు సన్మానించారు. కార్యక్రమానికి వ్యాఖ్యాతగా గుడిపల్లి నిరంజన్ వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ గైక్వాడ్ రఘునాథ్ వైభవ్, అదనపు కలెక్టర్ కుమార్ దీపక్, నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే కూచుకుల్ల రాజేష్ రెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు, పాత్రికేయులు తదితరులు పాల్గొన్నారు.

మహబూబ్ నగర్ ప్రాంతీయ ప్రతినిధి : తెలంగాణ రాష్ట్ర సాధన కోసం సర్వం త్యాగం చేసిన అమర వీరుల ఆకాంక్షలు, ఆశయాల సాధన దిశగా అందరం కృషి చేయాలని వనపర్తి జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అన్నారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఆదివారం ఐడీఓసీ ఆవరణలో ఘనంగా నిర్వహించారు. జిల్లా ఎస్పీ రక్షిత కే మూర్తి, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంచిత్ గంగ్వార్ తో కలిసి అమరవీరుల స్థూపానికి నివాళి అర్పించారు. అనంతరం జిల్లా కలెక్టర్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జిల్లా ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏ ఆశయంతో అయితే ఏర్పడిందో ఆ దిశగా మనందరం కృషి చేసి ప్రతి ఒక్కరికీ సామాజిక న్యాయం, ఆర్థిక ఫలాలు అందించే విధంగా రాష్ట్ర అభివృద్ధి కోసం కృషి చేయాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న బాలబాలికలకు నా ఆశీస్సులు అందజేస్తూ మీ అందరికీ మరొక్కసారి తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియచేస్తున్నానని తెలియజేస్తూ కలెక్టర్ ప్రసంగాన్ని ముగించారు. కార్యక్రమంలో ఎస్పీ రక్షిత కే మూర్తి, అదనపు కలెక్టర్ సంచి త్ గంగ్వార్, జడ్పీ చైర్మన్ లోక్ నాథ్ రెడ్డి, ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి, వనపర్తి మునిసిపల్ చైర్మన్ పుట్టపాకుల మహేష్, ఎంపీపీ కిచ్చారెడ్డి, డీఎస్పీ వెంకటేశ్వర్లు, ఏఓ భాను ప్రకాష్, ఆర్డీవో పద్మావతి, జడ్పీ సీఈఓ యాదయ్య, డిప్యూటీ సీఈఓ రామ మహేశ్వర్, జిల్లా స్థాయి అధికారులు, ఉద్యోగులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు, ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.



మహబూబ్‌నగర్‌లో కలెక్టర్ జి. రవి నాయక్

మహబూబ్ నగర్ : తెలంగాణ రాష్ట్ర 10 సంవత్సరాల దినోత్సవ వేడుకలను మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఆదివారం ఎన్నికల నిబంధన మేరకు అధికారులు ఈ వేడుకలు నిర్వహించారు.రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మహబూబ్ నగర్ జిల్లా కేంద్రం లో అర్‌డీబీ అతిథి గృహం వద్ద ఉన్న అమర వీరుల స్థూపం వద్ద పూలమాల వేసి నివాళులు అర్పించారు. రాష్ట్ర అటవీ, పర్యావరణ,శాస్త్ర సాంకేతిక శాఖ ముఖ్య కార్యదర్శి,మహబూబ్ నగర్ స్థానిక సంస్థల నియోజకవర్గ ఆబ్జర్వర్ ఏ.వాణి ప్రసాద్, జిల్లా కలెక్టర్ జి. రవి నాయక్, జిల్లా కలెక్టర్ కార్యాలయంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, జోన్-7 జోగులాంబ కార్యాలయం నందు తెలంగాణ అవతరణ దినోత్సవం సంద్భంగా జాతీయ జెండా ఆవిష్కరణ చేసిన జోన్-7 జోగులాంబ డి ఐ జి ఎల్. ఏస్. చౌహాన్, జిల్లా పోలీస్ కార్యాలయం కార్యాలయం దగ్గర జాతీయ జెండా ఆవిష్కరణ చేసిన జిల్లా ఎస్పీ హర్షవర్ధన్, మున్సిపల్ కార్యాలయం దగ్గర చైర్మన్ ఆనంద్ కుమార్ గౌడ్, వివిధ ప్రభుత్వ కార్యాలయాల దగ్గర ఆయ శాఖల అధికారులు ప్రభుత్వ పాఠశాలలు ప్రైవేటు పాఠశాలల దగ్గర జాతీయ జెండాను ఎగురవేసి రాష్ట్రవసర్న శుభాకాంక్షలు తెలిపారు.

మహబూబ్ నగర్ : సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వంలో తెలంగాణ ఉద్యమకారులకు సముచితస్థానం ఉంటుందని డీసీసీ ఉపాధ్యక్షులు సత్తూరు చంద్రకుమా రౌడ్ అన్నారు. జిల్లా కాంగ్రెస్ కార్యాలయం ఆవరణలో ఆదివారం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు నిర్వహించారు. చంద్రకుమార్ గౌడ్ జాతీయ పతాకాన్ని ఎగుర వేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, వైస్ చైర్మన్ షబ్బీర్, ఏపీ మిథున్ రెడ్డి , జిల్లా మీడియా సెల్ కన్వీనర్ సీజే బెనహర్, సీనియర్ నాయకులు ఎస్పీ.వెంకటేష్, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు వసంత, జిల్లా కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షులు రాజేశ్వర్ రెడ్డి, నాయకులు బెక్కరి అనిత, అన్వర్ పాషా, లక్ష్మణ్ యాదవ్, అజ్మత్అలీ, నయీమోద్దీన్, ఆవేజ్, చంద్రశేఖర్, సుభాష్ ఖత్రి, వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



నాగర్‌కర్నూల్‌లో కలెక్టర్ ఉదయ్‌కుమార్ ..

బాలానగర్ : తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆదివారం ఉదయం అన్ని ప్రభుత్వ కార్యాలయాలపై త్రివర్ణ పతాకాన్ని ఆయా శాఖల అధికారులు త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు.పోలీస్ స్టేషన్పై ఎస్సై తిరుపాలజీ. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పై ఉపాధ్యక్షులు ప్రతాప్. వ్యవసాయ శాఖ కార్యాలయం పై శాఖ నిర్వాహకుడు ప్రశాంత్ రెడ్డి. గ్రంథాలయ శాఖపై నిర్వాహకులు లలితమ్మ .మండల అభివృద్ధి కార్యాలయం పై ఎంపీపీ కమల. మండల మహిళా సమాఖ్య కార్యాలయం పై ఏపిఎం నాగరాజు. ఈజీఎస్ వద్ద రాజశేఖర్ రెడ్డి. మహాత్మా గాంధీ విగ్రహం వద్ద జడ్పిటిసి జరుపల కళ్యాణి ,మండల తహసీల్దార్ కార్యాలయం పై అధికారి శ్రీనివాస్ రెడ్డి వివరణ పథకాన్ని ఆవిష్కరించారు. మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద మండల అధ్యక్షులు శంకర్ నాయక్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా గిరిజన సంఘం నాయకులు లక్ష్మణ్ నాయక్, మండల కాంగ్రెస్ నాయకులు వెంకటేశ్వర రెడ్డి, కేసర్ వెంకటరెడ్డి, దత్తాత్రేయ .రఫిక్ ,మాజీ ఎంపీపీ యాదగిరి గౌడ్,జగన్ నాయక్ పాల్గొన్నారు.

డ్ క్రాస్ సొసైటీ చైర్మన్ నటరాజ్ ఆధ్వర్యంలో ..

రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో ఆదివారం తెలంగాణ అవతరణ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో తెలంగాణ తల్లి చిత్రపటానికి పూలమాల వేసింది ఇవాళ అర్పించారు. రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ నటరాజ్ మాట్లాడుతూ తెలంగాణ ఏర్పడి పది సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా దశాబ్ది ఉత్సవాలు నిర్వహించుకుంటున్నామని వైస్ చైర్మన్ డాక్టర్ శ్యాముల్ అన్నారు.అనంతరం స్టేట్ బాడీ మెంబర్ రమణయ్య ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ లో జెండా ఆవిష్కరణ చేశారు. కార్యక్రమంలో కోశాధికారి జగపతిరావు, ఈసీ మెంబర్ ఉమేష్ మల్లేష్ , రెడ్ క్రాస్ మేనేజర్ నరసింహ, బ్లడ్‌బ్యాంకు అడ్మినిఆఫీసర్‌లత,అనాధాశ్రమం సూపర్డెంట్ వెంకటేశ్వరమ్మ బ్లడ్ బ్యాంక్ టెక్నీషియన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మిడ్జిల్ :మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాలలో ప్రభుత్వ కార్యాలయంలో ప్రభుత్వ పాఠశాలలో, ప్రైవేటు పాఠశాలలు తెలంగాణ ఆవిర్భవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఎంపీడీవో కార్యాలయం పై ఎంపీటీ సుదర్శన్ జాతీయ జెండాను ఎగరవేశారు. తహసీల్దార్ కార్యాలయంపై తహసీల్దార్ రాజు నాయక్, వ్యవసాయ కార్యాలయం పై ఏవో సిద్దార్థ, మహిళా సమైక్య కార్యాలంపై ఏపీఎం రాందాస్ నాయక్, పిఎసిఎస్ కార్యాలయంపై చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, పోలీస్ స్టేషన్లో ఎస్సై ఆనంద్,ప్రభుత్వ ఆస్పత్రిలో డాక్టర్ శివకాంత్, గ్రామపంచాయతీలలో ప్రత్యేక అధికారులు జాతీయ జెండాలను ఎగరవేశారు.కార్యక్రమంలో జడ్పీటీసీ శశిరేఖబాలు, మిడ్జిల్ ఎంపీటీసీ సభ్యులు మహమ్మద్ గౌస్ ,ఎంపీ ఓ అనురాధ, మండల గిర్దవరి, మండల శాఖ అధికారులు, మాజీ సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

మహమ్మదాబాద్: రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆదివారం. మండల వ్యాప్తంగా ప్రభుత్వ కార్యాలయాలు,పాఠశాలలు,పంచాయతీ కార్యాలయంలో మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయంపై తహసీల్దార్ తిరుపతయ్య, పోలీస్ స్టేషన్ పై ఎస్ఐ శేఖర్ రెడ్డిలు జాతీయ జెండాను ఎగరవేశారు.కార్యక్రమంలో డిప్యూటీ చంద్రశేఖర్,ఆర్ఐ యాదయ్య,సర్వేర్ ఋగోపాల్,మాజీ పిఎసీఎస్ చైర్మన్ కమ్మతం శ్రీనివాస్ రెడ్డి,మాజీ పిఎసిఎస్సి చైర్మన్ కమతం విష్ణువర్ధన్ రెడ్డి,శాంతి రంగ్య,సీనియర్ అసిస్టెంట్ శివశంకర్,విజయలక్ష్మి,వేణు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



బాలానగర్‌లో..



మహమ్మదాబాద్‌లో..



మిడ్జిల్‌లో..

అంత్యక్రియలకు ఆర్థిక సాయం



నవతెలంగాణ- మిడ్జిల్

మండలంలోని వాడ్యాల గ్రామానికి చెందిన తంగ్రికంటి శ్రీశైలం రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. విషయం తెలుసుకున్న నాయకులు గడ్డల విజయ్ కుమార్ గ్రామ నాయకులతో కలిసి మృతదేహాన్ని సందర్శించి నివాళ్ళు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు అనంతరం శ్రీశైలం భార్యకు గడ్డల విజయ్ కుమార్ ఆదివారం ఐదువేల రూపాయలు అంత్యక్రియలకు ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో వెంకటేష్ గౌడ్, బీర్ల ఎల్లయ్య యాదవ్, మాదారం మల్లయ్య, బీర్ల మల్లయ్య, బీరయ్య, వడ్ల జనార్దన్ చారి, మాదారం పరశురాములు, మాదారం బసవరాజు, నజీర్, తంగ్రికంటి జంగయ్య, మాదారం నరసింహ తదితరులు పాల్గొన్నారు.

ఫ్యామిలీ రెస్టారెంట్ ప్రారంభం



నవతెలంగాణ బాలానగర్

బాలానగర్ మండల కేంద్రంలో పెద్దయి పల్లి వద్ద అభిరుచి ఫ్యామిలీ రెస్టారెంట్‌ను జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి ఆదివారం ప్రారంభించారు.హైదరాబాద్ బెంగళూరు జాతీయ రహదారిపై ప్రయాణికులకు సరసమైన ధరలకు తినుబండారాలను అందించే ఫ్యామిలీ రెస్టారెంట్‌ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మామిడికుంట శంకర్ నాయక్. వెంకటేశ్వర రెడ్డి ,వెంకట్ రెడ్డి. దత్తాత్రేయ, ఓబీసీ మండల యాదయ్య, రఫిక్ , వెంకటయ్య, నాయకులు ఉన్నారు.

హెడ్‌మాస్టర్ ఇష్టారాజ్యం ?

నవ తెలంగాణ- బాలానగర్

రాజాపూర్ మండల పరిధిలోని తిరుమలాపూర్ గ్రామపంచాయతీలోని, నర్సంల్లితాండా స్కూల్ లో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్న స్కూల్ హెడ్ మాస్టర్ స్కూల్లో ఎటువంటి ప్రోగ్రాం జనవరి 26,ఆగస్టు 15,తెలంగాణ అవతరణ దినోత్సవం సందర్భంగా నర్సంపల్లి తండాలోని స్కూల్లో ఎటువంటి కార్యక్రమాలు జరిగినా గ్రామ పెద్దలకు,పేరెంట్స్ లకు కమిటీ చైర్మన్ లకు సమాచారం ఇవ్వరు. వాళ్లకి ఇష్టానుసారం కార్యక్రమాలు చేసుకుంటారు. దానితోపాటు పేరెంట్స్ మీటింగ్ కూడా జరుపుకోరు.మీడియా ప్రజా ప్రతినిధులు ప్రశ్నించగా ఏం సమాధానం చెప్పలేక పోతున్నారు.దయచేసి స్కూల్లో పేరెంట్స్ మీటింగ్ తదితర కార్యక్రమలకు స్పందించి హెడ్మాస్టర్ పై సంబంధిత రాజాపూర్ మండల ఎంఈఓ స్పందించాలని గ్రామస్తులు కోరారు. ఇప్పటికైనా రవీందర్ రెడ్డి మారాలని వారు కోరారు.

డీసీఎం ఢీకొని మోటార్ సైకిలిస్ట్ మృతి

నవతెలంగాణ-పెబ్బేరు



డీసీఎం ఢీకొని మోటార్ సైకిలిస్టు మృతి చెందిన సంఘటన పెబ్బేరు మండలం అయ్యవారిపల్లి గ్రామంలో ఆదివారం చోటుచేసుకున్నది. గ్రామస్తులు అందించిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన ఆనంద్ సాగర్ (40). తన మోటార్ సైకిల్ పై పెట్రోల్ బంక్ వైపు వెళ్తుండగా వనపర్తి నుంచి కొల్లాపూర్ వైపు వెళ్తున్న డీసీఎం ఢీకొట్టడంతో ఆనంద్ సాగర్ కు తీవ్ర గాయాలయ్యాయి. చేయి విరిగిపోయి తలకు బలమైన గాయం కావడంతో ప్రైవేట్ కారులో పెబ్బేరు లోని ప్రైవేట్ ఆస్పత్రికి తరలించగా పరిస్థితి విషమంగా ఉండడంతో కర్నూల్ తరలిస్తుండగా మార్గమధ్యంలోనే మృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు.ఆనంద్ సాగర్ కు భార్య ఇద్దరు కూతుళ్ల కుమారుడు ఉన్నారు.సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టంకు వనపర్తి ఏరియా ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

వీపనగండ్లలో పట్టపగ లే చోరీ

నవ తెలంగాణ- వీపనగండ్ల



మండల కేంద్రానికి చెందిన కనుమౌని సత్యనారాయణ ఇంట్లో పట్టపగలే దొంగలు పడిన సంఘటన చోటు చేసుకున్నది. వీపనగండ్ల గ్రామానికి చెందిన కనమౌని సత్యనారాయణ దంపతుల రాధమ్మ పిల్లలకు కొత్త బట్టలు తేవడానికి ఇంటికి తాళం వేసి ద్విచక్ర వాహనంపై వనపర్తికి బయలుదేరినట్లు బాధితులు పేర్కొన్నారు కొద్ది దూరం వెళ్ళినాక ఇంటి తలుపులు తెరుచుకుని ఉన్నాయని దొంగలు పడినట్లు ఫోన్ రావడంతో వేణు తిరిగి ఇంటికి రావడం జరిగిందని ఇంటికి వేసిన తాళం పగలగొట్టి ఉందని, బీరువా పగలగొట్టి 8 తులా ల బంగారం గొలుసులు, 12 తులాల వెండి గొలుసులు, 56,500 నగదు తీసుకెళ్లినట్లు వారు గుర్తించారు.బాధితుడు ఫిర్యాదు మేరకు ఎస్సై నందికర్ సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు. వనపర్తి నుంచి వచ్చిన పోలీస్ క్లూస్ వేలిముద్రలు సేకరించారు. బాధితుడి ఫిర్యాదు మేరకు బాధితుడు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

గుంటనక్కను కాపాడిన కృష్ణసాగర్ బృందం

నవతెలంగాణ- పెబ్బేరు



ప్రమాదంలో ఉన్న గుంట నక్కను కృష్ణ సాగర్ బృందం కాపాడారు. పెబ్బేరు మండలం గుమ్మడం గ్రామం కొత్త తండా లో నూతనంగా తోవిన బావిలో మూడు రోజుల క్రితం గుంట నక్క బావిలో పడి పోయింది. ప్రమాదం అంచులోకి వెళ్లిందని పెబ్బేర్ అటవీ శాఖ సెక్షన్ ఆఫీసర్ రాణి ద్వారా సమాచారం తెలుసుకున్న వనపర్తి జిల్లా సాగర్ స్నేక్స్ సొసైటీ అధ్యక్షులు చీర్ల కృష్ణ సాగర్ తన శిష్య బృందంతో గుమ్మడం కొత్త తండాకు చేరుకొని బావిలో పడినటువంటి గుంట నక్కను పెద్ద పెద్ద తాళ్ల సాయంతో నీళ్ల బావిలో పడి ప్రాణాయాప స్థితిలో ఉన్న నక్కను వడ్డుకు చేర్చారు. దాన్ని వెంటనే వనపర్తి జిల్లా పశు వైద్యశాలకు తరలించి అక్కడ డాక్టర్ దానికి వైద్య చికిత్సలు చేసిన అనంతరం దాన్ని వనపర్తి జిల్లా అడవి శాఖ అధికారి డిఎఫ్ఓ నవీన్ రెడ్డి ఆదేశానుసారం వనపర్తి మండలం తిరుమలయ్య గుట్ట కంచిరోనికుంటలో వదిలారు. ఈ సందర్భంగా కృష్ణ సాగర్ మాట్లాడుతూ ఇలాంటివన్నీ ప్రాణులకు ప్రమాదంలో ఉన్నట్లయితే వెంటనే నాకు 9985545526 ను ఫోన్ ద్వారా సంప్రదించగలరని తెలిపారు అనంతరం ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ రాణి మాట్లాడుతూ ఇలాంటి గుంట నక్కలు మన ప్రాంతంలో అంతరించిపోయే దశలో ఉన్నాయి ఇలాంటి సందర్భంలో ఇలాంటి నక్కలను కాపాడుకోవడం మనందరి బాధ్యత అని తెలిపారు. కృష్ణసాగర్ చాలా రిస్క్ తో కూడినటువంటి సహెూపితమైన సాహసం చేసి గుంట నక్కను సురక్షితంగా బావిలో నుంచి రక్షించి బావి ఒడ్డుకు చేర్చారు. కార్యక్రమంలో సాగర్ స్నేక్ సొసైటీ గోపాల్, సందీప్ సాయి, దేవేందర్, నాగ శేషు పాల్గొన్నారు.

సీనియర్ మేట్లను ఫీల్డ్ అసిస్టెంట్ గా నియమించాలి

నవతెలంగాణ- వనపర్తి



జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం కింద ఉపాధి కూలీలకు ప్రతి కొత్త గ్రామపంచాయతీలలో పనులను కనిపిస్తున్న ఈజీఎస్ సీనియర్ మేట్లను ఫీల్డ్ అసిస్టెంట్లుగా నియమించి నెలకు 26 వేల రూపాయల వేతనం ఇవ్వాలని సీనియర్ మెట్ల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీను నాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక సీఐటీయూ కార్యాలయంలో కవిత అధ్యక్షతన ఆదివారం విలేకరుల సమావేశం నిర్వహించారు.కొత్త గ్రామ పంచాయతీలు ఏర్పడిన నాటి నుంచి ఈజీఎస్ పనులను ఫీల్డ్ అసిస్టెంట్లుగా అవతారమెత్తి అన్ని రకాల పనులు చేస్తున్న నెలకు కనీస వేతనం లేకుండా గత ఆరు సంవత్సరాల నుంచి ఎట్టి పని చేస్తున్నామన్నారు. గత ప్రభుత్వానికి అనేక దఫాలుగా ఫీల్డ్ అసిస్టెంట్లుగా తీసుకోవాలని మొరపెట్టుకున్న పెడచెవిన పెట్టిందన్నారు. రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం ఏర్పడిన నుంచి మమ్ములను ఫీల్డ్ అసిస్టెంట్‌గా తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రజా ప్రతినిధులకు మొర పెట్టుకున్నామన్నారు. అయినా ఉలుకు లేదు పలుకు లేదన్నారు. జిల్లాలో 79 గ్రామాలల్లో ఎఫ్ఏ లు పాత్ర పోషిస్తున్న మాకు మాత్రం వేతనం లేదన్నారు. కాబట్టి తక్షణమే ఫీల్డ్ అసిస్టెంట్లుగా తీసుకోవాలని జూన్ 10వ తేదీన హైదరా బాదులో ఈ డిమాండ్ తో రాష్ట్ర సదస్సు ఉంటుందన్నారు. ఈ సదస్సుకు రాష్ట్ర పంచాయతీరాజ్‌శాఖమాత్యులు సీతక్క హాజరవుతున్నారని తెలిపారు. సీనియర్ మేట్లు ఈ సదస్సుకు హాజరు కావాలని ,ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి మమ్ములను ఫీల్డ్ అసిస్టెంట్ గా తీసుకోవాలని పాలక ప్రభుత్వానికీ డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ ప్రెస్ మీట్ సమావేశంలో సీనియర్ మెట్ల సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కవిత ,జిల్లా ఉపాధ్యక్షురాలు మమత, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి అంజనేయులు పాల్గొన్నారు.

కుటుంబ కలహాలతో వ్యక్తి ఆత్మహత్య

నవతెలంగాణ - ఆత్మకూరు

ఆత్మకూరు మండల పరిధిలోని పినెంచర్ల గ్రామంలో ఒక వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన చోటుచేసుకున్నది. ఈసంఘటనపై గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. పిన్నెంచర్ల గ్రామానికి చెందిన మదారి శ్రీనివాసులు (33) ఇతను ప్రేమ వివాహం చేసుకున్నాడని, డ్రైవర్ వృత్తి చేస్తూ ఉండేవాడని,అయితే అక్రమ సంబంధాలు అనే అనుమానంతో కుటుంబ కల హాలతో తాగిన మైకం లో ఇంట్లోనే ఉరి వేసుకున్నట్లు గ్రామస్తులు తెలిపారు. ఆదివారం కుటుంబ సభ్యులు,చుట్టుపక్కల వాళ్ళు చూడడంతో అప్పటికే మృతి చెందినట్లు వారు పేర్కొన్నారు. మృతుడికి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నట్లు గ్రామస్తులు తెలిపారు."ఎలాంటి ఫిర్యాదు అందలేదు" ఎస్సై." ఆత్మకూరు మండల పరిధిలోని పిన్నించర్ల గ్రామంలో ఆదివారం ఒక వ్యక్తి ఆత్మహత్య సంఘటనపై ఎలాంటి ఫిర్యాదు అంద లేదని ఎస్ఐ నరేందర్ పేర్కొన్నారు.

నేటి నుండి బడిబాట

నవతెలంగాణ- ఆత్మకూరు

రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలలో ఈనెల జూన్ 3, నుండి జూన్ 16 వరకు బడిబాట కార్యక్రమం నిర్వహించాలని ప్రభుత్వం సూచించింది. ఈ సందర్భంగా ప్రతిరోజు ఉదయం ఇట్టి కార్యక్రమం నిర్వహించాలని, జిల్లా ,మండల ,గ్రామస్థాయిలో అంగన్వాడి పిల్లలను సమీప ప్రాథమిక పాఠశాలలో చేర్పించాలని ప్రభుత్వం సూచించింది.ఈ సందర్భంగా పలు సన్నాహాగా సమావేశాలు కూడా నిర్వహించారు. నేటి నుంచి బడిబాట కార్యక్రమం ప్రారంభం కానున్నది.

ఐక్యతతో బీడీ కూలి రేట్ల పెంపుకోసం ఉద్యమించాలి



అమరచింత: బీడీ కూలి రేట్లు పెంపుదల చేసేదాకా కార్మికు లందరూ ఐక్యతతో ఉద్యమిం చాలని బీడీ కార్మిక సంఘం జేఏసీ కన్వీనర్లు మహమూద్, కే సూర్యం పిలుపునిచ్చారు.ఆదివారం అమరచింత మున్సిపాలిటీ లోని మార్క్స్ భవనంలో సిఐటియు, ఐఎఫ్టియు, ఏఐటీయూసీ, ఐఎన్‌టీయూసీ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో బీడీ కార్మిక సంఘం జేఏసీ కమిటీని ఎన్నుకున్నారు. జేఏసీ నూతన కమిటీ కన్వీనర్లుగా మహమూద్,కే.సూర్యం లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ఏప్రిల్ నెలలోనే బీడీ కార్మికులకు బీడీ కూలి రేట్లు పెంచి ఇవ్వాలి, బీడీ యాజమాన్యం, కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నాలుగుసార్లుగా సమావేశాలను నిర్వహించిన యాజమాన్యం మొండివైఖరిని అవలంబించి బీడీ కూలీరేట్లను పెంచుటకు నిర్లక్ష్యం చేస్తున్నారని వారు ఆరోపించారు. నిజామాబాదు జిల్లాలో బీడీ కార్మికులకు పెంచిన విధంగా ఈ ప్రాంతంలో కూడా కార్మికులకు బీడీ కూలి రేట్లు పెంచి ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు.నూతనంగా ఏర్పడిన బీడీ కార్మిక సంఘం జేఏసీ కో కన్వీనర్లుగా జేఎస్ దేవదానం,వేణుగోపాల్, మోష,దాసు,సభ్యులుగా అరుణ్ కుమార్, సామెల్,రాజు,కొండన్న, వెంకటన్న, బుచ్చన్న, ఆర్ఎస్.రమేష్, శ్యాంసుందర్, రవీందర్, జానిస్టు, బాలరాజులను ఎన్నుకున్నారు.

ఎక్కువ మందికి సహాయం చేయాలి:ఎన్ఆర్ఐ

నవతెలంగాణ- ఆత్మకూరు

ఎక్కువ మందికి సహాయం చేయాలని ఎన్ఆర్ఐ చంద్రశేఖర్ రెడ్డి అన్నారు. ఆత్మకూరు మండల పరిధిలోని పిన్నెంచర్ల గ్రామానికి చెందిన చంద్రశేఖర్ రెడ్డి గత కొన్ని ఏళ్ల అమెరికాలో ఉంటున్న ఆయన ప్రస్తుతం స్వగ్రామమైన పిన్నెం చర్ల గ్రామానికి వచ్చారు. ఈ సందర్భంగా ఆదివారం ఆయన స్వగృహం నందు విలేకరులతో మాట్లాడుతూ ..చేసే సహాయం ఇతరులకు చాలా ముఖ్యమైనదిగా ,ఎక్కువ మందికి ఉపయోగపడే విధంగా ఉండాలని ఆయన పేర్కొన్నారు. గ్రామంలో ఇదివరకు దేవాలయంలో చోరీ జరిగినందున అట్టి ప్రదేశాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు.త్వరలోనే గ్రామంలో ఇంకా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు.

అమరవీరుల ఆశయాలను కొనసాగిస్తాం

- ఆవిర్భావ వేడుకల్లో ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి
- ఎమ్మెల్యే క్యాంపు, పట్టణ కాంగ్రెస్ కార్యాలయాల్లో జెండా ఆవిష్కరణ

నవతెలంగాణ- వనపర్తి



అమరవీరుల ఆశయాలను కాంగ్రెస్ ప్రభుత్వం కొనసాగిస్తుందని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అన్నారు. వనపర్తి జిల్లా కేంద్రంలో వనపర్తి పట్టణంలో ప్రజా పవన్లో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో పాల్గొని జాతీయ జెండాను ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి ఆవిష్కరించారు. ఈ ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు ముఖ్యఅతిథిగా వనపర్తి ఎమ్మెల్యే మేఘా రెడ్డి పాల్గొని జాతీయ జెండా ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా వనపర్తి నియోజకవర్గం ప్రజలందరికీ తెలంగాణ ఆవిర్భవ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడి నేటితో పదేళ్లు పూర్తయిన నేపథ్యంలో ఈరోజు తెలంగాణ రాష్ట్రంలో తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన తల్లి సోనియా గాంధీకి తెలంగాణకు సపోర్ట్ చేసిన సుష్మా స్వరాజ్ కు అమలుపరిచిన మీరా కుమారికి వారందరికీ వనపర్తి నియోజకవర్గం తరపున ప్రత్యేకంగా అభినందనలు తెలియజేస్తున్నామని తెలిపారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత ఇది మొదటి ఆవిర్భావ దినోత్సవం కావడంతో ఈ వేడుకలలో అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తుందన్నారు. గడిచిన 10 సంవత్సరాలు గతంలో ఉన్న ప్రభుత్వం ఉద్యమకారులను అన్ని విధాలుగా ఆదుకుంటామని ఉద్యమకారులకు నట్టేట ముంచేశారన్నారు. గొప్పలు చెప్పడం తప్ప గత ప్రభుత్వం ఏమి చేయలేదు వాళ్ల కుటుంబాలు బాగుపడ్డావి తప్ప ఉద్యమకారులను దరిదాపులకు కూడా రానివ్వలేదన్నారు. మొన్న జరిగిన ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో ఉద్యమకారులను గౌరవించుకుంటామన్నారు. ఉద్యమకారులను అన్ని విధాలుగా ఆదుకుంటామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారన్నారు. ఉద్యమకారులను కాంగ్రెస్ పార్టీ ఎప్పటికీ మర్చిపోదని, అన్ని విధాలుగా సహకరిస్తామన్నారు. కావున వనపర్తి నియోజకవర్గం ప్రజలందరికీ తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. వనపర్తి పట్టణ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నంది హిల్స్ లో పట్టణ అధ్యక్షులు చీర్ల విజయ్ చందర్ తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ముందు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వనపర్తి పట్టణ అధ్యక్షులు చీర్ల విజయ చందర్, వనపర్తి నియోజకవర్గం సమన్వయకర్త లక్కాకుల సతీష్ ,మున్సిపల్ చైర్మన్ పుట్టపాక మహేష్ ,మున్సిపల్ వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణయ్య మున్సిపల్ కౌన్సిలర్స్ బి వెంకటేశ్వర్లు, చీర్ల సత్యం విభూతి నారాయణ జంపన్న, నక్క రాములు, భాష నాయక్ ,లక్ష్మీ, రవి యాదవ్, జయసుధ ,మధుగౌడ్, వినోద్ కుమార్ ,మాజీ కౌన్సిలర్ కాంగ్రెస్ పార్టీ అన్ని విభాగాల అధ్యక్షులు అన్ని వార్డుల అధ్యక్షులు సోషల్ మీడియా కన్వీనర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ,కాంగ్రెస్ పార్టీ అభిమానులు కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ఘనంగా రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం

- అమరవీరుల ఆశయాలు ఆకాంక్షలను నెరవేర్చాలి
- రాష్ట్ర ఆవిర్భావ వేడుకల్లో జిల్లా కలెక్టర్



వనపర్తిలో..



ఆత్మకూరులో..

నవతెలంగాణ -వనపర్తి

తెలంగాణ రాష్ట్ర సాధన కోసం సర్వం త్యాగం చేసిన అమర వీరుల ఆకాంక్షలు, ఆశయాల సాధన దిశగా అందరం కృషి చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అన్నారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఆదివారం ఐడీఓసీ ఆవరణలో ఘనంగా నిర్వహించారు. జిల్లా ఎస్పీ రక్షిత కే మూర్తి, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంచిత్ గంగ్వార్ తో కలిసి అమరవీరుల స్థూపానికి నివాళి అర్పించారు. అనంతరం జిల్లా కలెక్టర్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జిల్లా ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏ ఆశయంతో అయితే ఏర్పడిందో ఆ దిశగా మనందరం కృషి చేసి ప్రతి ఒక్కరికీ సామాజిక న్యాయం, ఆర్థిక ఫలాలు అందించే విధంగా రాష్ట్ర అభివృద్ధి కోసం కృషి చేయాలని పేర్కొన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణ ప్రాంతం పేదరికంలో వుండి అభివృద్ధికి నోచుకోలేదని, అన్ని రకాల వనరులు ఉన్నా ఆశించిన స్థాయిలో అభివృద్ధి కాకపోవడంతో నీళ్ళు, నిధులు, ఉద్యోగాల కొరకు దశాబ్దాల కాలం పోరాటం చేసి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నామని పేర్కొన్నారు. సాధించుకున్న రాష్ట్రంలో ప్రతి ఎకరాకు సాగు నీరు, తాగు నీరు అందే విధంగా ప్రభుత్వం కృషి చేస్తుందని, ఇదేక్రమంలో ఉద్యోగ ఖాళీలు అన్నీ భర్తీ చేసి నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు కల్పించడం, ప్రైవేటు రంగంలో సైతం అధిక ఉద్యోగాలు పొందేందుకు ప్రభుత్వం ఉత్తమ పారిశ్రామిక విధానం అవలంబిస్తుందని కలెక్టర్ తెలిపారు.ఇప్పటి వరకు జిల్లా అభివృద్ధిలో భాగస్వాములైన ప్రజలకు, ప్రజాప్రతినిధులకు, అధికారులకు శాంతి భద్రతల నిర్వహణలో అహర్నిశలు కృషి చేస్తున్న జిల్లా పోలీస్ యంత్రాంగానికి, ప్రింట్ మరియు ఎలెక్ట్రానిక్ మీడియా పాత్రికేయులకు నా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియచేస్తున్నానన్నారు. అలాగే కార్యక్రమంలో పాల్గొన్న బాలబాలికలకు నా ఆశీస్సులు అందజేస్తూ మీ అందరికీ మరొక్కసారి తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియచేస్తున్నానని తెలియజేస్తూ కలెక్టర్ ప్రసంగాన్ని ముగించారు. కార్యక్రమంలో ఎస్పీ రక్షిత కే మూర్తి, అదనపు కలెక్టర్ సంచి త్ గంగ్వార్, జడ్పీ చైర్మన్ లోక్ నాథ్ రెడ్డి, ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి, వనపర్తి మునిసిపల్ చైర్మన్ పుట్టపాకుల మహేష్, ఎంపీపీ కిచ్చారెడ్డి, డీఎస్పీ వెంకటేశ్వర్లు, ఏఓ భాను ప్రకాష్, ఆర్డీవో పద్మావతి, జడ్పీ సీఈఓ యాదయ్య, డిప్యూటీ సీఈఓ రామ మహేశ్వర్, జిల్లా స్థాయి అధికారులు, ఉద్యోగులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు, ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

వీపనగండ్ల : మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాలలో ప్రతినిధులు, అధికారులు ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను జరుపుకున్నారు. పోలీస్ స్టేషన్ దగ్గర ఎస్సై నందికర్, తాసిల్దార్ కార్యాలయం దగ్గర తాసిల్దార్ వరలక్ష్మి, ఎంపీడీవో కార్యాలయం దగ్గర ఎంపీపీ కమలేశ్వరరావు , మండల వ్యవసాయ కార్యాలయం దగ్గర ఏవో దా కేశ్వర్ గౌడ్ సామాజిక ఆసుపత్రి దగ్గర డాక్టర్ ప్రియాంక, మండల మహిళా సమైక్య కార్యాలయం దగ్గర అధ్యక్షురాలు శాంతమ్మ, ఆయా గ్రామాలలో గ్రామ పంచాయతీ కార్యాల దగ్గర గ్రామపంచాయతీ కార్యదర్శులు జాతీయ జెండా ఎగరేసి స్వీట్లు పంపిణీ చేసి వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాసరావు డిప్యూటీ తాసిల్దార్ కృష్ణమూర్తి, సూపరిటెంట్ రవి నారాయణ, ఏపీఎం బుచ్చన్న మండల మండల మహిళా సమైక్య కార్యదర్శి శ్యామల, కంప్యూటర్ ఆపరేటర్ ఆమె ర్, ఏపీవో శేఖర్ గౌడ్, టెక్నికల్ అసిస్టెంట్లు, పంచాయతీ కార్యదర్శులు నరేష్ రాజు నాయక్ శ్రీకాంత్, బాలశేశి, రాఘవేంద్ర రెడ్డి, కురుమయ్య ఆర్ఐ కురుమూర్తి, డాక్టర్ శబరి, డాక్టర్ లక్ష్మీకాంత్, ఎంపీటీసీల ఫోరం సంఘం జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఇంద్రకంటి వెంకటేష్, ఎంపీటీసీలు ఈశ్వరమ్మ, భాస్కర్ రెడ్డి, రాము పాల్గొన్నారు.

పాన్గల్ : మండలం తెల్ల రాళ్లపల్లి తండాలో రాష్ట్ర అవతరణది దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు ఆ గ్రామపంచాయతీ కార్యాలయం దగ్గర నిర్వహించారు ఏర్పడిన జెండాను స్పెషల్ అధికారి విద్యాసాగర్ రెడ్డి ఆవిష్కరించారు.కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి నర్మదా ఉపాధ్యాయులు అంగన్వాడీలు ఆశలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

పాన్గల్ మండలం లో అన్ని గ్రామపంచాయతీ కార్యాలయం, ప్రైవేట్ సంస్థ , ప్రభుత్వ సంస్థ కార్యాలయంలో రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం ప్రజలు ఘనంగా నిర్వహించారు.అనంతరం కార్యాలయంలో జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో, తాసిల్దార్, వైద్య అధికారులు అధికారులు ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు వివిధ పార్టీల నాయకులు తదితరులు పాల్గొని ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు

వీపనగండ్ల : పదేళ్ల పండగ గా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా మంత్రి జూపల్లి కృష్ణారావు ఆదేశాల మేరకు మండల కేంద్రంతో పాటు కల్వరా ల, గోవర్ధనగిరి, తూముకుంట, సంగినేనిపల్లి పలు గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధుల ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన తల్లి సోనియాగాంధీ చిత్రపటానికి నాయకులు, ప్రజాప్రతినిధులు ఘనంగా పాలాభిషేకం చేశారు. అంత కుముందు కల్వ రాలలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, భారత జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీల ఫోరం సంఘం జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఇంద్ర కంటి వెంకటేష్, కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు కల్వరాల నరసింహ ,కాంగ్రెస్ పార్టీ మండల సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ విజయభాస్కర్ రెడ్డి, మండల నాయకులు వెంకట రాజయ్య రమేష్ గౌడ్, అఖిల్, సత్యనారాయణ నరసింహ, చిన్నారెడ్డి, వికలాంగుల సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మీసాల మోహన్, వీరయ్య, మాజీ ఎంపిటిసి పెంటయ్య కుమ్మరి వెంకటస్వామి, బి, వెంకట స్వామి, చుక్క కరుణాకర్, కమ్మరి స్వామి, దర్గేష్, సుధాకర్ రెడ్డి, గట్టు రాజయ్య సంఘ సేవకులు వా విలాల, మదన్ మోహన్ రావు, చిన్న పాగ మౌలాలి, పల్స ,రామన్ గౌడ్, తిరుపతయ్య యాదవ్, రాజు, బాబు తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరు : ఆత్మకూరు పట్టణ ,మండల పరిధిలోని వివిధ గ్రామాలలో ఆదివారం 11వ తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.మండల తహసీల్దార్ కార్యాలయం నందు ఎమ్మార్వో రాజు, మున్సిపల్ కార్యాలయం నందు చైర్మన్ గాయత్రి రవికుమార్ ,మండల పరిషత్ కార్యాలయం నందు ఎంపీపీ బంగారు శ్రీనివాసులు, మార్కెట్ యార్డు నందు శ్రీనివాసులు,పోలీస్‌స్టేషన్ నందు ఎస్ఐ నరేందర్ ,సర్కిల్ ఇన్స్పెక్టర్ కార్యాలయం నందు సిఐ శివకుమార్, వివిధ గ్రామాలలో జెండా ఆవిష్కరించారు.

చిన్నంబావి: మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు ఘనంగానిర్వహించారు. వందేమాతరం గీతంతో ప్రారంభిస్తూ జన గణమన గీతం తో ముగింపు వేడుకలు జెండా ఆవిష్కరించారు. అనంతరం తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన సోనియాగాంధీ చిత్ర పటానికి మండల కేంద్రంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు అందరూ కూడా సోనియమ్మ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు కేఎంఆర్ ట్రస్ట్ చైర్మన్ అధినేత కొత్త కళ్యాణ్ కుమార్, బీచుపల్లి యాదవ్ పూలదండలతో, తెలంగాణ ఉద్యమకారులకు శాలువతో సన్మానించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు శ్రీలత, ప్రతాప్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శేఖర్ యాదవ్ సింగిల్ విండో చైర్మన్ బగ్గారి నరసింహారెడ్డి ,కొప్పునూరు మాజీ సర్పంచ్ బీచుపల్లి యాదవ్, చిన్నంబావి సర్పంచ్ రంజిత్ కుమార్ వెలగొండ ఎంపీటీసీ మహాదేవ్ గౌడ్ ఎంపీటీసీ పుష్పావతి,జిల్లా మహిళా సంఘం అధ్యక్షురాలు, సోషల్ మీడియా రవీందర్ గౌడ్ ఉన్నారు.

అమరచింత: తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు సందర్భంగా ఆదివారం అమరచింత మండల కేంద్రంలో తహసిల్దార్ కార్యాలయ ఆవరణలో తహసిల్దార్ షేక్ చాంద్ పాషా జాతీయ జెండాను ఆవిష్కరించారు. పట్టణంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో శ్రీనివాసులు జాతీయ జెండాను ఎగరవేశారు.అలాగే పురపాలక కార్యాలయంలో చైర్పర్సన్ వి మంగమ్మ జాతీయ జెండాను ఎగరవేశారు.



పాన్గల్‌లో..



చిన్నంబావిలో..

తెలంగాణ మలి దశ ఉద్యమకారులకు సన్మానం



పెబ్బేరు : తెలంగాణ దశాబ్ది ఉత్సవాలను పెబ్బేరు మండలంలో ఘనంగా జరుపుకున్నారు.60 ఏండ్ల తెలంగాణ రాష్ట్ర కల సహకారం చేసిన తెలంగాణ తల్లి సోనియా గాంధీ చిత్ర పటానికి మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పాలాభిషేకంచేశారు. అనంతరం తెలంగాణ మలి దశ ఉద్యమ కారులు మైనద్దీన్ టీచర్, ఈశ్వరయ్య గౌడ్ టీచర్, భాస్కర చారి, రామన్ గౌడ్ నాయకులను శాలువా, పూల మాలలతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, సర్పంచు రవీందర్ నాయుడు, నాయకులు గంధం రాజశేఖర్, వెంకటేష్ సాగర్, సురేందర్ గౌడ్, రంజిత్ కుమార్, అశ్విని సత్యా నారాయణ, అక్కమ్మ దయాకర్ రెడ్డి, యుగేందర్,రెడ్డి, గంధం సునీల్ కుమార్, సర్వేష్, రాములు, వినయ్, నరసింహ నాయుడు, వెంకటేష్,ఎల్లారెడ్డి, రామన్ గౌడ్, మల్లేష్,రాజా గౌడ్,భగవంతు నాయుడు, బొట్టు శ్రీను,సత్యా నారాయణ రెడ్డి,యూత్ కాంగ్రెస్ నేత లక్ష్మణ్ సతీష్, భారతి ,రాము, రవి సాగర్, రంగన్న పాల్గొన్నారు.

ప్రభుత్వ కార్యాలయాల వద్ద వేడుకలు

తెలంగాణ ఆవిర్భావ వేడుకలను పెబ్బేరు మండల కేంద్రంలోని ప్రభుత్వ కార్యాలయాల వద్ద ఘనంగా జరుపుకున్నారు. పోలీస్ స్టేషన్ నందు ఎస్ఐ హరిప్రద్ రెడ్డి, పురపాలక కార్యాలయం నందు చైర్పర్సన్ ఎద్దుల కరుణ శ్రీ సాయి, మండల పరిషత్ కార్యాలయం నందు ఎంపీపీ ఆవుల శైలజా కురుమూర్తి, తాసిల్దార్ కార్యాలయం నందు తాసిల్దార్ లక్ష్మి జాతీయ జెండాలను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ కర్రే స్వామి, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, ఎంపీడీవో రవీందర్, ఎంపీటీసీ రాధా యాదగిరి, నాయకులు పెద్దింటి వెంకటేష్, తాసిల్దార్ కార్యాలయ, మండల పరిషత్ కార్యాలయం అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

శ్రీధర్ రెడ్డిని హత్య చేసిన దుండగులను అరెస్టు చెయ్యాలి : సీపీఐ(ఎం)

నవతెలంగాణ- చిన్నంబావి

శ్రీధర్ రెడ్డిని హత్య చేసిన దుండగులను అరెస్టు చెయాలని సీపీఐ(ఎం) కార్యదర్శి రాజేం దర్‌గౌడ్ అన్నారు. మండలం పరిధిలోని లక్ష్మీ పల్లి లో విలేకర్ల సమావేశంతో ఆయన మాట్లాడుతూ శ్రీధర్ రెడ్డి ని హత్య చేసిన దుండ"గులను ఆధా రాలతో గుర్తించి వెంటనే అరెస్టు చెయాలన్నారు. లక్ష్మీ పల్లి గ్రామంలో 15 రోజుల క్రితం శ్రీధర్ రెడ్డి తమ కళ్ళందొడ్డిలో నిద్రిస్తున్న సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు హత్య చేయడం దారుణ మన్నారు. నేటికీ 15 రోజులు పూర్తి అవుతున్నా కూడా ఇప్పటికీ హత్య చేసిన దుండగులను పోలీస్ యంత్రాంగం సంపూర్ణ ఆధారా లతో గుర్తించ లేదన్నారు.ఈ హత్య ను పరిశీలన చేస్తే పథకం ప్రకారంగానే హత్య చేశారని ఆరోపించారు. శ్రీధర్ రెడ్డి ఆ గ్రామంలో ఒక రాజకీయ నాయకులు. ఇప్పటికీ హంతకులను గుర్తించకుంటే, ప్రజల్లో న్యాయవ్యవస్థపై అపనమ్మకం ఏర్పడుతుందన్నారు. ప్రజలకు విశ్వాసం కలిగించాలంటే తక్షణమే ఆధారాలతో హంతకులను గుర్తించి చట్టం ప్రకారంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.సమావేశంలో సీపీఐ(ఎం) మండలకమిటీ సభ్యులువెంకటేష్, ఓగులయ్య, దర్గాస్వామి డిమాండ్ చేశారు.

ప్రైవేటు పాఠశాలకరస్పాండెంట్‌పై హత్యాయత్నం

- మారణ ఆయుధాలతో దాడి, పరిస్థితి విషమం,
- కేసు నమోదు జాగిలాలతో గాలింపు
- సంఘటన స్థలాన్ని పరిశీలించిన డీఎస్పీ





నవ తెలంగాణ పెబ్బేరు

పెబ్బేరు మున్సిపాలిటీ పరిధిలోని కిష్టారెడ్డిపేట సమీపంలోనీ మాంటిసోరి ప్లే వే స్కూల్ కరస్పాండెంట్ రాజేందర్ గౌడ్ పై శనివారం అర్ధరాత్రి దాటాక గుర్తు తెలియని వ్యక్తులు మారణ ఆయుధాలతో దాడి చేసి హత్యాయత్నానికి ప్రయత్నించారు. ఆయన పరిస్థితి విషమించడంతో మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ ఆస్పత్రికి తరలించారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మున్సిపాలిటీ కేంద్రంలోని కిష్టారెడ్డిపేట సమీపంలో మాంటిసోరి పాఠశాల నిర్వాహకుడు కరస్పాండెంట్ అయిన రాజేందర్ గౌడ్, కుటుంబ సభ్యులతో కలిసి స్కూల్ ఆవరణలోని గదిలో నిద్రిస్తుండగా గుర్తు తెలియని వ్యక్తులు శనివారం అర్ధరాత్రి దాటాక గొడ్డలితో తల, మెడపై నరకగా మెడ భాగం బాగా దెబ్బతింది. దాడి చేసే క్రమంలో కుటుంబ సభ్యులు లేచేసరికి దుండగులు పారిపోయినట్లు తెలిపారు. కాగా పాఠశాల లో సీసీ కెమెరాల ఏర్పాటు చేసినప్పటికీ పాఠశాల గదుల నిర్మాణం చేపడుతున్న సందర్భంగా అవి పని చేయడం లేదని తెలిపారు. విషయం తెలుసుకున్న పోలీసులు ఆదివారం వనపర్తి డిఎస్పి వెంకటేశ్వరరావు, కొత్తకోట సీఐ రాంబాబులు సంఘటన స్థలానికి చేరుకుని వివరాలు తెలుసుకున్నారు. జాగిలాలను రప్పించి దాడికి పాల్పడిన వ్యక్తులను పట్టుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై హరిప్రసాద్ రెడ్డి తెలిపారు. దాడికి గల కారణాలను తెలుసుకునేందుకు పోలీసులు యత్నిస్తున్నారు. దాడికి గురైన రాజేందర్ గౌడ్ నాగర్ కర్నూల్ జిల్లా కోడేరు మండలం రాజాపూర్ గ్రామానికి చెందిన వారని ఆయన పెబ్బేరు మున్సిపాలిటీ కేంద్రంలో గత కొన్ని ఏళ్ల నుంచి ప్రైవేటు పాఠశాలను ఏర్పాటు చేసుకొని ఇక్కడే ఉంటున్నట్లు పోలీసులు తెలిపారు.



వీపనగండ్లలో..



అమరచింతలో..

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నాగర్‌కర్నూల్
3
సోమవారం | జూన్ 03, 2024 | www.navatelangana.com



ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనాలు

నవతెలంగాణ- వంగూరు

మండలంలోని జడ్పీహెచ్ఎస్ ప్రభుత్వం పాఠశాలలో 1991-92లో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థులు 33ఏండ్ల తర్వాత ఆదివారం పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు. వారికి చదువు చెప్పిన ఉపాధ్యాయులు భద్రయ్య, రామకృష్ణారెడ్డి, కృష్ణయ్య, ఏపీ.మల్లయ్యలను ఘనంగా సన్మానించి పాదాభిందనం చేశారు. ఇలాంటి పూర్వ విద్యార్థుల సమ్మేళనాలు ఎన్ని పెట్టుకున్న తక్కువేనని సంతోషం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో అశోక్, దేవేందర్, బాలస్వామి, శ్రీధర్, విష్ణు, కాశన్న, జనార్దన్ రెడ్డి, రాజేందర్, వెంకటయ్య, సత్తయ్య, విష్ణు, గాపూర్, తదితరులు ఉన్నారు.



వెల్దండ : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2005-06లో పదో తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థిని, విద్యార్థులు ఆదివారం మండల కేంద్రంలోని ఆకృతి ఫంక్షన్ హాల్‌లో పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం నిర్వహించారు. వారికి చదువులు చెప్పిన ఉపాధ్యాయులను శాలువాలు, పూలమాలలు వేసి ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో విద్యార్థులు మట్ట శ్రీనివాస్ గౌడ్, మల్లేష్ యాదవ్, రమేష్, దార్ల కుమార్, అర్.శ్రీనివాస్, శేఖర్ ఉన్నారు.

సోనియా గాంధీ చిత్రపటానికి పాలాభిషేకం

నవతెలంగాణ-వెల్దండ



తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం పురస్కరించుకుని మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం సోనియాగాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా శ్రీశైలం-హైదరాబాద్ జాతీయ రహదారిపై సోనియాగాంధీ చిత్ర పటం ఏర్పాటు చేసి పార్టీ శ్రేణులు పాలాభిషేకం చేశారు. తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేసిన సోనియాగాంధీకి దశాబ్ది ఉత్సవాల సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మండల పరిషత్ అధ్యక్షురాలు విజయ జైపాల్ నాయక్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మోతిలాల్ నాయక్, ఎల్లండ మాజీ సర్పంచ్ భూపతిరెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్, మాజీ వార్డు సభ్యులు ఎర్ర శ్రీను, కడురం, నాయకులు శ్రీనివాస్ యాదవ్, రమేష్ ముదిగొండ, పత్య పుల్లయ్య, కృపానందం, రాము, గజిని శీను, భారత్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ మోసపూరిత హామీలకు నిదర్శనం ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి గెలుపు

- బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కొత్త రవీందర్ రావు

నవతెలంగాణ-ఉప్పునుంతల

ముఖ్యమంత్రి సొంత నియోజకవర్గం రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఓట్ల కంటే ముందు 6 గ్యారంటీల పేరుతో ప్రజలను మోసం చేసి రాష్ట్రంలో అధికారంలోకి వచ్చినా కొద్ది రోజులకే ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా స్థానిక సంస్థ ఎమ్మెల్సీ ఎలక్షన్లలో మెజార్టీ లేకున్నా కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి పోటీలో అధికారంలో ఉన్నాం కదా అని అహంకారంతో పైసతో ఎవరినైనా కొనొచ్చని బెదిరింపులకు గురిచేసి ఉమ్మడి జిల్లాలో బీఆర్ఎస్ ఎంపీపీ, జడ్పీటీసీ, ఎంపీటీసీలను అధికార పార్టీలో జాయిన్ చేసుకున్నారు. తెలంగాణ ప్రజానీకం మరోసారి మోసాలకు గురి కాకుండా ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా స్థానిక సంస్థ ఎన్నికలలో బీఆర్ఎస్ అభ్యర్థి నవీన్ కుమార్ రెడ్డి గెలుపుకు కృషి చేసిన వారికి ధన్యవాదాలు తెలిపారు. అధికార కాంగ్రెస్ పార్టీ పార్లమెంటు ఎలక్షన్లో కూడా ఎన్ని ప్రలోబాలకు గురి చేసిన ఆర్ఎస్.ప్రవీణ్ కుమార్ గెలుపు కూడా నల్లేరు మీదా నడకలాగే ఉంటదని కాంగ్రెస్ ఇచ్చిన మోసపోయామని గ్రామాల్లోని ప్రజలు పెద్ద మొత్తంలో బీఆర్ఎస్‌కు మద్దతు తెలిపారు. ఉప్పునుంతల మండలంలోని కొంతమంది కాంగ్రెస్ నాయకులు బీజేపీతో లోపకాయి ఒప్పందంతో బీజేపీకి ఓట్లు వేశారు. అయినా బీఆర్ఎస్ అభ్యర్థి ఆర్ఎస్.ప్రవీణ్ కుమార్ గెలుపు ఖాయమని, అన్ని గ్రామాలలో పూర్తి మద్దతుగా బీఆర్ఎస్‌కు సహకరించిన ప్రజలకు మండల పార్టీ తరుపున ధన్యవాదాలు తెలుపుతున్నామని మండల అధ్యక్షులు కొత్త రవీందర్రావు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.

శ్రీజ కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ



నవతెలంగాణ-వెల్దండ

మండల కేంద్రానికి చెందిన బడుగ రామకృష్ణ భార్య శ్రీజ బైకు ప్రమాదంలో గాయపడి యెన్నం ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. సమాచారం తెలుసుకున్న కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ఆదివారం ఆస్పత్రికి వెళ్లి శ్రీజను పరామర్శించారు. అనంతరం వైద్యులను అడిగి శ్రీజ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్య సేవలు అందించి త్వరగా కోలుకునేల మందులందువ్వాలని డాక్టర్లకు సూచించారు. ఎమ్మెల్యే వెంట కాంగ్రెస్ మండల నాయకులు, వెల్దండ మాజీ సర్పంచ్ భూపతి రెడ్డి, కల్వకుర్తి మాజీ సర్పంచ్ ఆనంద్, నాయకులు వావిళ్ళ సంజీవ్ కుమార్ యాదవ్, అలీ బాయ్, నారాయణ, మట్ట వెంకటయ్య గౌడ్, ఎర్ర శీను, రామకోటి ఉన్నారు.

నర్సుల చికిత్స వికటించి 6 నెలల గర్భిణీ మృతి

- నాటకీయంగా ప్రభుత్వాస్పత్రికి తరలింపు
- ఆస్పత్రి ముందు బంధువుల ధర్నా

నవతెలంగాణ-నాగర్‌కర్నూల్ రూరల్

నర్సుల చికిత్స వికటించి 6 నెలల గర్భిణీ మృతి చెందిన సంఘటన నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో మాంగళ్య వస్త్రాలయానికి ఎదురుగా ఉన్న ప్రియాంక ఆస్పత్రిలో ఆదివారం చోటుచేసుకుంది. బంధువులు తెలిపిన వివరాల ప్రకారం తాడూరు మండలానికి చెందిన దళిత మహిళ పద్మ(36), భర్త మహేందర్‌కు 11ఏళ్ల ఒక కూతురు ఉంది. కూతురు తరువాత రెండో సంతానం కలగలేదు. నిరాశ చెంది, రెండో సంతానం కోసం చాలా ఆస్పత్రుల చుట్టూ తిరిగి, 10 లక్షల పైగానే ఖర్చు చేసుకున్నారు. గత సంవత్సరం చివర్లో గర్భం కన్ఫర్మ్ అయ్యాక, హెల్త్ చెకప్ నిమిత్తం మొదటి నెల నుండి ప్రియాంక ఆస్పత్రి డాక్టర్‌ను సంప్రదిస్తూ, సూచించిన మందులు వాడుతున్నారు. ఈ క్రమంలో కడుపు నొప్పి రావడంతో ఆదివారం ఉదయం 7గంటలకే ఆస్పత్రికి వెళ్లారు. ఆస్పత్రిలో డాక్టర్ అందుబాటులో లేకపోవడంతో అందులో పనిచేసే నర్సులు, డాక్టర్ ఫోన్ కాల్ సలహా మేరకు స్కానింగ్ చేసి, సూదులు ఇచ్చి గ్లూకోజ్ బాటిల్ అరెంజ్ చేశారు. కొంత సమయం తర్వాత, పేషెంట్ వెంట ఉన్న వారు గ్లూకోజ్ లోపలికి పోవడం లేదని నర్సులకు చెప్పారు. ఆమెకు చలిగా ఉందని మేమే గ్లూకోజ్ ఆపామని నిర్లక్ష్యంగా సమాధానమిచ్చారు. ఇంకా కొంతసేపు అయ్యాక పరిస్థితి విషమించి, బాడీ అంతా చల్లబడి పోయిందన్నారు. ఫోన్‌లో డాక్టర్‌తో మాట్లాడి, ఆమె సూచన మేరకు అప్రమత్తమైన నర్సులు వెంటనే పద్మను జిల్లా ఆస్పత్రికి తీసుకెళ్లాలంటూ బాధితులకు చెప్పారు. నర్సుల చెప్పినట్లుగానే ప్రభుత్వ ఆస్పత్రికి తీసుకెళ్లారు. అప్పటికే గర్భిణీ మృతి చెందినట్లు ప్రభుత్వ ఆస్పత్రి వైద్యులు నిర్ధారించారు. దీంతో ఆగ్రహించిన బంధువులు, ప్రియాంక ఆస్పత్రి సిబ్బంది నిర్లక్ష్యంతోనే మహిళా మృతి చెందిందని ఆస్పత్రి సిబ్బందితో గొడవకు దిగారు. గర్భిణీ మృతికి కారణమైన ప్రియాంక ఆస్పత్రిపై కఠినమైన చర్యలు తీసుకోవాలని రోడ్డుపై బైఠాయించి ధర్నా చేశారు.



ప్రియాంక ఆస్పత్రిని సీజ్ చేయాలి : సీపీఐ(ఎం) మండల కార్యదర్శి జి.అశోక్

నవతెలంగాణ-కందనూలు



నాగర్‌కర్నూల్ పట్టణంలో గర్భిణీల జీవితాలతో చెలగాటమాడుతున్న ప్రియాంక ఆస్పత్రిపై చర్యలు తీసుకొని సీజ్ చేయాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి జి.అశోక్ డిమాండ్ చేశారు. ఆదివారం తాడూరు మండల కేంద్రానికి చెందిన పద్మ మరణం ప్రియాంక ఆస్పత్రి వాళ్ల చేసిన హత్యగా భావించాల్సిన అవసరముందన్నారు. గర్భిణీ మరణించిన కనీసం ఆస్పత్రి యజమాన్యం స్పందించకపోగా వారిపై ఎటువంటి తప్పు లేకుండా చూసుకోవడానికి చనిపోయిన తర్వాత ప్రభుత్వాసుపత్రికి తరలించడం దుర్మార్గమన్నారు. ఆస్పత్రి యజమాన్యంపై క్రిమినల్ కేసులు నమోదు చేయలని డిమాండ్ చేశారు. ఆస్పత్రిలో విపరీతమైన ఫీజులు వసూలు చేస్తారని, ఎవరైనా అడగడానికి వెళ్తే వారిపై కేసులు పెట్టే ప్రయత్నం ఆస్పత్రి యజమాన్యం చేస్తుందన్నారు. ఆస్పత్రిలో కనీస వసతులు కూడా లేవని ఆస్పత్రికి ఉండాల్సిన వాతావరణం కూడా ప్రియాంక ఆస్పత్రికు లేదన్నారు. జిల్లా వైద్యాధికారులు వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సత్యం, నవీన్ పాల్గొన్నారు.

సజావుగా కౌంటింగ్ నిర్వహించేలా ఏర్పాట్లు

- కలెక్టర్ ఉదయ్ కుమార్

నవతెలంగాణ-కందనూలు

జూన్ 4న జరగబోయే నాగర్‌కర్నూల్ లోక్‌సభ ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియకు సంబంధించి కేంద్ర ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలకు అనుగుణంగా నిర్వహణ ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఉదయ్‌కుమార్ తెలిపారు. ఆదివారం నాగర్‌కర్నూల్ నెల్లికొండ వ్యవసాయ మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన కౌంటింగ్ కేంద్రాన్ని కేంద్ర ఎన్నికల సంఘం కేటాయించిన కౌంటింగ్ అబ్జర్వర్స్ రుచేస్ జైవన్షీ సత్పాల్ శర్మలతో కలిసి కలెక్టర్ కౌంటింగ్ ప్రక్రియ ఏర్పాటును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాగర్‌కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గానికి సంబంధించి ఓట్ల లెక్కింపు ఈనెల 4న చేపట్టనున్నట్లు తెలిపారు. కౌంటింగ్ కేంద్రాల్లోకి ఎలాంటి వస్తువులు, మొబైల్‌ఫోన్లు అనిమతి లేదన్నారు. ఉదయం 8 గంటలకు కౌంటింగ్ ప్రక్రియ ప్రారంభమవుతుందని, మొదట పోస్టల్ బ్యాలెట్ లెక్కింపు జరుగుతుందన్నారు. తెలిపారు. కౌంటింగ్ కేంద్రాల వద్ద పటిష్టమైన మూడంచెల భద్రతా ఏర్పాట్లు చేశామన్నారు. కౌంటింగ్ సిబ్బందిని ఉదయం 5.30గంటలలోగా కేంద్ర ఎన్నికల కౌంటింగ్ అబ్జర్వర్ సమక్షంలో ర్యాండమైజేషన్ చేసి టేబుళ్ల వారీగా కేటాయిస్తామన్నారు. ప్రతీ కౌంటింగ్ టేబుల్ వద్ద ఒక కౌంటింగ్ సూపర్‌వైజర్, కౌంటింగ్ అసిస్టెంట్, మైక్రో అబ్జర్వర్ ఉంటారన్నారు. రాజకీయ పార్టీల ఏజెంట్ల సమక్షంలో ఉదయం స్ట్రాంగ్ రూములను తెరుస్తారన్నారు. ఓట్ల లెక్కింపు కోసం నాగర్‌కర్నూల్, అచ్చంపేట, గద్వాల, వనపర్తి అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించి 16 టేబుళ్లు, అల్లంపూర్, కల్వకుర్తి, కొల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించి 14 టేబుళ్ల చొప్పున ఏర్పాటు చేస్తున్నామన్నారు. పోస్టల్ బ్యాలెట్‌కు సంబంధించి ప్రత్యేకంగా 14 టేబుళ్లను ప్రతి టేబుల్‌కు ఒక సీసీ కెమెరాలను ఏర్పాటు చేశామన్నారు. కౌంటింగ్ ప్రక్రియను పూర్తిస్థాయిలో పరిశీలించేందుకు ప్రతి అసెంబ్లీ కౌంటింగ్ కేంద్రాలలో 17 సీసీ కెమెరాల చొప్పున మొత్తం 150 సీసీ కెమెరాలను ఏర్పాటు చేశామన్నారు. కౌంటింగ్ విధుల్లో పాల్గొనే సిబ్బందితో పాటు, ఓట్ల లెక్కింపు కేంద్రాల్లో వివిధ కార్యకలాపాల నిర్వహణ కోసం నియమించబడిన ప్రతీ ఒక్కరు వారి వారి విధులను అంకితభావంతో నిర్వర్తించే రెండు విడుతల శిక్షణను ఇదివరకే ఇచ్చామన్నారు. కౌంటింగ్ కేంద్రంలోకి సెల్‌ఫోన్, ఎలక్ట్రానిక్ పరికరాలు తీసుకెళ్లేందుకు అనుమతి లేదన్నారు. కౌంటింగ్ ఏజెంట్ల వద్ద, సిబ్బంది వద్ద కూడా సెల్‌ఫోన్లు ఉండొద్దన్నారు. కౌంటింగ్ కేంద్రంలో ప్రతి మూల కవర్ చేసేలా సీసీ కెమెరాల నిఘా ఉంటుందన్నారు. స్ట్రాంగ్‌రూమ్ నుంచి లెక్కింపు కేంద్రం వరకు, బారికేడ్లు, పటిష్ట భద్రత ఉంటుందన్నారు. కార్యక్రమంలో వనపర్తి అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్, ఇతర అధికారులు పాల్గొన్నారు.



జిల్లాకు చేరిన కేంద్ర ఎన్నికల కౌంటింగ్ అబ్జర్వర్లు

జూన్ 4న నిర్వహించే నాగర్‌కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గ కౌంటింగ్ ప్రక్రియ పర్యవేక్షణకు ఇద్దరు సీనియర్ ఐఏఎస్ అధికారులను కేంద్ర ఎన్నికల కమిషన్ కౌంటింగ్ అబ్జర్వర్లుగా కేటాయించినట్లు కలెక్టర్ ఉదయ్‌కుమార్ తెలిపారు. ఆదివారం నాగర్‌కర్నూల్ కలెక్టరేట్ వచ్చిన కౌంటింగ్ అబ్జర్వర్లను కలెక్టర్ పూల మొక్కలు అందజేసి స్వాగతం పలికారు. కౌంటింగ్ అబ్జర్వర్లు కలెక్టర్‌తో సమావేశమై కౌంటింగ్ వివరాలు, ఎన్నికల సిబ్బంది కేటాయింపులు తదితర అంశాలపై చర్చించాలి. హర్యానా రాష్ట్ర 2002 సంవత్సరం సివిల్ సర్వీస్ అధికారి సత్పాల్ శర్మకు వనపర్తి, గద్వాల, అల్లంపూర్ నియోజకవర్గాల కౌంటింగ్ అబ్జర్వర్‌గా కౌంటింగ్ ప్రక్రియను పర్యవేక్షించనున్నారు. మరో కౌంటింగ్ అబ్జర్వర్‌గా మహారాష్ట్రకు చెందిన 2009 సంవత్సరం బ్యాచ్ ఐఏఎస్ అధికారి రుచేస్ జైవన్షీ నాగర్‌కర్నూల్, కల్వకుర్తి, అచ్చంపేట, కొల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గాల కౌంటింగ్ ప్రక్రియను పర్యవేక్షించనున్నరని తెలిపారు. నియోజకవర్గాల వారీగా కేటాయించిన కౌంటింగ్ సిబ్బంది వివరాలను అబ్జర్వర్లు ఆన్‌లైన్ పరిశీలించారు. కౌంటింగ్ సిబ్బంది రెండోవ విడత రాండమైజేషన్ సోమవారం కౌంటింగ్ అబ్జర్వర్ల సమక్షంలో నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వనపర్తి అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్, కలెక్టరేట్ ఏవో చంద్రశేఖర్, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ జాకీర్ అలీ, తదితరులు ఉన్నారు.

ఘనంగా రాష్ట్ర అవతరణ దినోత్సవం







నవతెలంగాణ-కందనూలు

తెలంగాణ రైతులు దేశానికే ఆదర్శంగా ఉండేలా రాష్ట్ర ప్రభుత్వం సరికొత్త ప్రణాళికలను రూపొందిస్తోందని, రైతుల సంక్షేమానికి, వ్యవసాయ పురోగతికి అవసరమైన కార్యాచరణ ప్రణాళికను అమలు చేస్తూ రైతు భరోసా, రైతుల రుణ మాఫీ పథకాల అమలుతో పాటు వ్యవసాయ కమీషన్ ఏర్పాటు దిశగా ప్రయత్నాలు ప్రారంభించిందని కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలు ఆదివారం నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ గ్రౌండ్ మైదానంలో ఘనంగా నిర్వహించారు. కలెక్టర్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. అంతకుముందు పోలీసుల గౌరవ వందనం స్వీకరించి, అమరవీరుల స్థూపం వద్ద నివాళులు అర్పించారు. అనంతరం కలెక్టర్, స్థానిక ఎమ్మెల్యే రాజేష్ రెడ్డితో కలిసి తెలకపల్లి మండలం పెద్దపల్లి గ్రామానికి చెందిన అమరుడైన జంగం శంకర్ కుటుంబ సభ్యులను కలెక్టర్, ఎస్పీ, ఎమ్మెల్యే, అధికారులు పూలమాల శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో జిల్లా ఎస్పీ గైక్వాడ్ రఘునాథ్ వైభవ్, అదనపు కలెక్టర్ కుమార్ దీపక్, నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే కూచుకుల్ల రాజేష్ రెడ్డి, గుడిపల్లి నిరంజన్, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

తెలంగాణ ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా జిల్లా కోర్టు ప్రధాన న్యాయమూర్తి డి.రాజేష్ బాబు తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం సీడబ్ల్యూఎస్ఎస్ విద్యార్థులకు రూ.20వేలు విలువ చేసే టీఎస్ఎంలను జిల్లా సేషన్స్ కోర్టు జడ్జి పంపిణీ చేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్ పి.మౌనిక, మొదటి అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి కే.మమతా రెడ్డి, నాగర్‌కర్నూల్ బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ రాధాకృష్ణ, జనరల్ సెక్రెటరీ పర్వత రెడ్డి, జిల్లా చీఫ్ అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ ఎస్.శ్రీదేవి, జిల్లా న్యాయశాఖ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు పి.శ్రీనివాస్ రెడ్డి, న్యాయవాదులు, ఇన్‌ఛార్జి జిల్లా విద్యాశాఖ అధికారి చంద్రశేఖర రావు, విలీన విద్యా సమన్వయకర్త వెంకటయ్య, స్ట్రాంగ్ టీచర్ వెంకటేశ్వర శెట్టి, ఐఈఆర్‌పీలు ప్రకాష్, మంజుల, సీడబ్ల్యూఎస్ఎన్ విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

నాగర్‌కర్నూల్ రూరల్ : తెలంగాణ అవతరణ దినోత్సవం సందర్భంగా నాగర్‌కర్నూల్ జిల్లా స్థానిక ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ జెండా ఎగురవేశారు. అనంతరం జిల్లా కేంద్రంలోని పాత పోలీస్ హెడ్ క్వార్టర్‌లో ఆయన కలెక్టర్‌తో పాటు జెండా ఎగురవేశారు. అదేవిధంగా పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో అమరవీరుల స్థూపానికి కలెక్టర్, ఎస్పీ, నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే కూచుకుళ్ల రాజేశ్వర్ రెడ్డిలు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో జిల్లా అడిషనల్ కలెక్టర్ దీపక్ కుమార్, అడిషనల్ ఎస్పీ సిహెచ్. రామేశ్వర్, వివిధ హోదాలలో అధికారులు, నాయకులు, ఉద్యోగులు, ప్రజలు పాల్గొన్నారు.

కల్వకుర్తి : తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ కల్వకుర్తి పట్టణంలో ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద జాతీయ జెండాను ఆవిష్కరించి తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు వేశారు. అనంతరం తెలంగాణ జేఏసీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. అంతకుముందు పలువురు తెలంగాణ ఉద్యమకారులను ఎమ్మెల్యే సన్మానించారు. కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ ఠాగూర్ బాలాజీ సింగ్, మాజీ జడ్పీటీసీ అశోక్ రెడ్డి, మాజీ సర్పంచ్ ఆనంద్ కుమార్, కౌన్సిలర్ గోరెటి శ్రీనివాసులు, జేసీ కన్వీనర్ సదానందం గౌడు పాల్గొన్నారు.

బల్మూరు : పదేండ్ల తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని మండలంలో ఘనంగా నిర్వహిస్తున్నారు. తహసిల్దార్ కార్యాలయం వద్ద తహసిల్దార్ శైలేంద్ర కుమార్, మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీపీ వేనేపల్లి అరుణ నర్సింగ్ రావు, పోలీస్ స్టేషన్ వద్ద ఎస్సై బాలరాజు, కేజీబీవీ వద్ద ఎస్.లలిత, ఐసీడీఎస్ ఎదురు వద్ద సీడీపీఓ లక్ష్మీ, పశు వైద్య కేంద్రం వద్ద డాక్టర్ వెంకటేష్, ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి పావని, ఎస్సీ బాలుర వసతి గృహం వద్ద పాండు, బీసీ బాలికల వసతి గృహం వద్ద హెచ్‌డబ్ల్యూఓ కురువమ్మ, కాంగ్రెస్ మండల అధ్యక్షులు మల్ రెడ్డి వెంకట్ రెడ్డి, గ్రామపంచాయతీ వద్ద చందర్, అంగన్వాడీ కేంద్రాల వద్ద జయప్రద, భాగ్య, శ్రీదేవి జాతీయ జెండాలను ఎగురవేశారు.

తెలకపల్లి : మండల కేంద్రంలో, పరిసర గ్రామాలలో ఆదివారం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు వైభవంగా నిర్వహించారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ కొమ్ము మధు, తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ పాండు నాయక్, పోలీస్ స్టేషన్లో ఎస్సై బి.నరేష్, సింగిల్ విండో కార్యాలయంలో చైర్మన్ డి.భాస్కర్ రెడ్డి, సీఎల్ఆర్ విద్యాసంస్థలో కరస్పాండెంట్ వి.రాజ మహేందర్ రెడ్డి, వివిధ గ్రామాల్లో గ్రామాల ప్రత్యేక అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, ఎంపీటీసీలు, మండల వ్యవసాయ అధికారులు, పాఠశాలల ప్రిన్సిపాల్స్, ప్రధానోపాధ్యాయులు జాతీయ జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ విజయనిర్మల, ఎంపీడీవో కృష్ణయ్య, వైస్ చైర్మన్ మామిళ్ళపల్లి యాదయ్య, సింగిల్ విండో డైరెక్టర్లు, ఎంపీటీసీలు అర్.రమేష్ లక్ష్మమ్మ, విజయలక్ష్మి, నారాయణమ్మ, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

వంగూరు : మండలంలోని తహసిల్దార్, ఎంపీడీవో, పోలీస్ స్టేషన్, ప్రైవేటు, ప్రభుత్వ పాఠశాలలతో పాటు 27 గ్రామ పంచాయతీలలో తెలంగాణ ఆవిర్భావ వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ బీమమ్మ, తహసిల్దార్ కిరణ్మయి, ఎంపీడీవో విజయభాస్కర్, జిల్లా కో-ఆప్షన్ సభ్యులు హమీద్, కాంగ్రెస్ మండల అధ్యక్షులు పండిత్ రావు, వర్కింగ్ ప్రెసిడెంట్ రమేష్ గౌడ్, యాదగిరిరావు, ఏపీఎం చంద్రయ్య, లాలు యాదవ్, జనార్ధన్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

వెల్దండ : మండల కేంద్రంలో పాటు మండల పరిధిలోని ఆయా గ్రామాలలో ఆదివారం తెలంగాణ ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. గ్రామపంచాయతీ కార్యాలయాల్లో ప్రత్యేక అధికారులు, తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ రవికుమార్, ఎంపీడీఓ కార్యాలయంలో మండల పరిషత్ అధ్యక్షురాలు విజయ, సింగిల్ విండో కార్యాలయంలో వైస్ చైర్మన్ రాజేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రైవేటు కార్యాలయాలు, భజన సంఘాల ఆధ్వర్యంలో జాతీయ జెండాల ఆవిష్కరించారు.

పెంట్లవెల్లి : మండలంతోపాలు గ్రామాలలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తెలంగాణ ఆవిర్భవ దినోత్సవాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మదుగం నరసింహ యాదవ్, కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కబీర్, సింగిల్ విండో చైర్మన్ రామన్ గౌడ్, ఎంపీటీసీ సుమలత శేషు, ఆవుట ఎర్ర శ్రీనివాసులు, వంగ భాస్కర్ గౌడ్, మాజీ సర్పంచ్ కోట్ల సురేందర్, మల్లేశ్వరం మాజీ సర్పంచ్ నాగరాజు, నాయకులు డబ్బా గోవిందు, నిరంజన్, వెంకటేశ్, హుస్సేన్ పాల్గొన్నారు.

ఊరుకొండ : మండల కేంద్రంతో పాటు మండలంలోని అన్ని గ్రామాల్లో తెలంగాణ రాష్ట్ర దశాబ్ది పండుగను మండల అధికారులు, ప్రజా ప్రతినిధులు, ప్రత్యేక అధికారుల ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఎంపీడీవో కార్యాలయం వద్ద ఎంపీపీ బక్క రాధా జంగయ్య, పోలీస్ స్టేషన్ వద్ద ఎస్సై వీరబాబు, గ్రామపంచాయతీ వద్ద ఎంఈఓ వెంకటేశ్, మండల మహిళా సమాఖ్య భవనం వద్ద మహిళా సమాఖ్య అధ్యక్షురాలు సుమిత్రమ్మ, అంగన్వాడీ కార్యాలయం వద్ద అరుణమ్మ, నేతాజీ యువజన సంఘం వద్ద అభిషేక్, నవ భారతి అసోసియేషన్ ఆధ్వర్యంలో నేతాజీ చౌక్ వద్ద మాజీ సర్పంచ్ మేకల శ్రీనివాసులు, తహసిల్దార్ కార్యాలయం వద్ద తహసిల్దార్ చెన్నకిష్టన్న జాతీయ జెండాను ఎగరవేశారు. కార్యక్రమంలో మండల ప్రజా ప్రతినిధులు, ప్రత్యేక అధికారులు పాల్గొన్నారు.

పెద్దకొత్తపల్లి : మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్, తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ ఎండి.యూసుఫ్ అలీ, పోలీస్ స్టేషన్లో ఎస్సై సతీష్, సింగిల్ విండో కార్యాలయంలో చైర్మన్ బుడుగు శ్రీనివాసులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి విజయకుమార్, మాడమాన్ దిన్నేలో జడ్పీటీసీ మేకల గౌరమ్మ చంద్రయ్య యాదవ్, పెద్దకొత్తపల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో మాజీ సర్పంచ్ ఆదేర్ల వెంకటేశ్వర్ రెడ్డి, సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల పాఠశాలలో ప్రిన్సిపల్ అకుల్, బాలికల గురుకుల పాఠశాలలో ప్రిన్సిపాల్ లత, బాలుర వసతి గృహంలో వార్డెన్ రవితేజ, ప్రభుత్వ ప్రైవేట్ సంస్థలలో జాతీయ పతాకాలను ఎగురవేశారు. కార్యక్రమంలో శివన్న, ఎంపీటీసీలు, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

తిమ్మాజిపేట : తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆదివారం మండల కేంద్రంలో వివిధ కార్యాలయాలలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. తహసిల్దార్ కార్యాలయంపై తహసిల్దార్ జెకె.మోహన్, ఎంపీడీవో కార్యాలయంపై ఎంపీటీసీ లీలావతి, పశువైద్య కార్యాలయంపై డాక్టర్ శివరాజ్, మండల రిసోర్స్ కేంద్రంపై ఎంఈఓ శ్రీనివాసులు, పోలీస్ స్టేషన్ పై ఎస్సై నరేందర్ రెడ్డి, మద్యం గోదాంలో ఇంచార్జ్ డిఎంఅబ్దుల్ వాసే, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వెంకటరామిరెడ్డి జాతీయ జెండాలను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు, వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

ఇళ్లల్లోకి చేరిన వర్షపు నీల్లు.. ఇబ్బందుల్లో ప్రజలు..

- గాలొస్తే గలగల.. వానొస్తే లోడలోడ..
- పేదలను పట్టించుకోని ప్రభుత్వాలు

నవతెలంగాణ - ఊరుకొండ

ఊరుకొండ మండల కేంద్రంలో ఆదివారం కురిసిన కుండపోత వర్షం నీళ్లు.. ఇళ్లలోకి చేరుకోవడంతో గ్రామానికి చెందిన ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఈ సందర్భంగా బాధిత ప్రజలు



మాట్లాడుతూ.. గత బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్ల పాలనలో ఉండి కూడా బడుగు బలహీన వర్గాల పేద ప్రజలకు ఒక్కటి అంటే ఒక్కటి కూడా డబల్ బెడ్ రూమ్ ఇల్లు నిర్మించలేదని వారు వాపోయారు. కల్లబొల్లి కథలు.. అమలు కానీ హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలను మరిచిపోతున్నారని వారు దుయ్యబట్టారు దళితులకు మూడెకరాల భూమి ఇస్తాం.. డబల్ బెడ్ రూమ్ ఇల్లు ఇస్తామని చెప్పడం తప్ప చేసింది ఏమి లేదని వారు విమర్శించారు. ఊరుకొండ మండల కేంద్రంలోని దళితవాడలో ఇల్లు లేని నిరుపేదలు చిన్న చిన్న రేకుల ఇళ్లు నిర్మించుకొని జీవనం సాగిస్తున్నారు. ఈ క్రమంలో వర్షాకాలం వచ్చిందంటే రేకుల ఇళ్ల గాలి వస్తే గలగల.. వానొస్తే లొడ లొడ అన్న చందంగా మారుతున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. గాలివానతో కూడిన వర్షాలకు రేకులు లేచిపోయి ప్రమాదాలు జరిగే దుస్థితి నెలకొందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ప్రభుత్వాలు, పాలకులు మారుతున్న.. బడుగు బలహీనవర్గాల బతుకులు మాత్రం ఏ మాత్రం మారడం లేదని



వారు విమర్శించారు. దళిత వాడకు చెందిన గడ్డం పద్మ మరియు గడ్డం మహేందర్, ప్రభావతి రమేష్ ఇళ్లల్లోకి వర్షపు నీరు చేరి.. బయట నుండి ఇల్లల్లోకి వెళ్లాలంటేనే తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి ఇల్లు లేని నిరుపేదలకు ఇల్లు మంజూరు చేసి ఆదుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని వారు పేర్కొన్నారు.

బీఆర్ఎస్ సంబరాలు

నవతెలంగాణ - తిమ్మాజిపేట

మహబూబ్‌నగర్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి నవీన్‌కుమార్ రెడ్డి విజయం సాధించడంతో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు జోగు ప్రదీప్ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా సంబరాలు నిర్వహించారు. ప్రధాన రహదారిపై బాణాసంచాలు పేల్చి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి సొంత జిల్లాలోని ఎమ్మెల్సీస్థానం గెలుచుకోవడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ విజయం మరిన్ని విజయాలకు దారితీస్తుందన్నారు. సీఎం సొంత జిల్లాల్లో బీఆర్ఎస్ సాధించిన ఈ గెలుపు మారుతున్న తెలంగాణ రాజకీయ ముఖ చిత్రంలో కీలక మలుపు తిరగబోతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రవీంద్రనాథ్ రెడ్డి, కో-ఆప్షన్ అబ్దుల్ రజాక్, నాయకులు వేణుగోపాల్ గౌడ్, స్వామి, హుసేని, తారాసింగ్, కొత్త వెంకటేష్,



సత్యయాదవ్, కాళ్ళ రాజు, ఆయుఖాన్, సలావుద్దీన్, సైపుద్దీన్, శ్రీనివాస్ గౌడ్, బేక్కిరి శివ, ప్రశాంత్, రాములు, రమాకాంత్, శివ, తదితరులు పాల్గొన్నారు.

వెల్దండ : స్థానిక సంస్థల మహబూబ్‌నగర్ ఎమ్మెల్సీ స్థానాన్ని బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి నవీన్‌కుమార్ రెడ్డి కైవసం చేసుకోవడం పట్ల వెల్దండ మండల బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో శ్రీశైలం- హైదరాబాద్ జాతీయ రహదారిపై ఆదివారం సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీశైలం-హైదరాబాద్ జాతీయ రహదారిపై బాణాసంచా పేల్చి కార్యకర్తలు స్వీట్లు పంచి సంబరాలు ఘనంగా నిర్వహించారు. రాబోవు రోజుల్లో బీఆర్ఎస్ పార్టీ తప్పనిసరిగా విజయం సాధిస్తుందని ఈ సందర్భంగా వారు ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వెల్దండ మాజీ వైస్ ఎంపీపీ వెంకటయ్య గౌడ్, మండల నాయకులు మధుసూదన్ రెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్ శేఖర్, మాజీ ఎంపీటీసీ భీమయ్య గౌడ్, నరసింహా, కొండల్ యాదవ్, తిరుమల్ రావు, పోల్ అశోక్, హనుమంత్, రవి, నిరంజన్, లాలయ్య తదితరులు పాల్గొన్నారు.



పూర్వ విద్యార్థుల సమ్మేళనం



నవ తెలంగాణ - మరికల్

మరికల్ మండలకేంద్రంలోప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 1988-89 పదవ తరగతి బ్యాచ్ విద్యార్థులు ఆదివారం సూర్యచంద్ర ఫంక్షన్ హాల్లో సమావేశం నిర్వహించారు. అప్పటి జ్ఞాపకాలను గుర్తు తెచ్చుకొని తమకు విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులు రఘుపతి రెడ్డి, భాస్కర్ రెడ్డి, బాలస్వామి, వేణుగోపాల్, ఉపాధ్యాయులను ఆహ్వానించి శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో. తిరుపతయ్య, ఆర్ భీమరాజు, కే విజయ్ కుమార్, చెన్నారెడ్డి, జగదీష్, గోవర్ధన్, వీరన్న, భాస్కర్, శ్రీనివాసులు, రంగయ్య, లక్ష్మీకాంత్ రెడ్డి, వెంకట్ రెడ్డి, ఎస్ ఆదినారాయణ, జంగిడి రాములు, మనోహర్ గౌడ్, చిన్న విజయ్, కాజా, అంజిరెడ్డి, ప్రభాకర్ రెడ్డి, యశోద, సువర్ణ, వి భాగ్యలక్ష్మి, రాజేశ్వరి, డి విజయలక్ష్మి, కే భాగ్యలక్ష్మి, సువర్ణ, అరుణ, వసంత, భాగ్యమ్మ, వరలక్ష్మి, నారాయణమ్మ, 1988-89 బ్యాచ్ పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

హైదరాబాద్‌కు తరలిన బీకేఎస్ నాయకులు



నవ తెలంగాణ - నారాయణపేట

హైదరాబాదులో జరిగే తెలంగాణ ఆవీర్భావ వేడుకలకు రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి చేతుల మీదుగా తెలంగాణ రాష్ట్ర ఆవీర్భావ దినోత్సవ పతకావిష్కరణ జరుగుతున్న సందర్భంగా భారతీయ కిసాన్ సంఘ్ నారాయణపేట జిల్లా నాయకులు ఆదివారం బయలుదేరారు. జెడ్పీ సీఈవో జ్యోతి ఆహ్వానం మేరకు.. తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమ నేతలు ప్రభుత్వ ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తు ద్వారా హైదరాబాద్‌కు బస్సులో వెళ్లడం జరిగిందని భారతీయ కిసాన్ సాంగ్ రాష్ట్ర జోనల్ కార్యదర్శి గుమ్మడాల వెంకోబ తెలిపారు. హైదరాబాద్ బయలుదేరిన వారిలో నాయకులు జిల్లా కార్యదర్శి అనంతరెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు శాసమూల బాలప్ప జిల్లా సహాయ కార్యదర్శి ప్రభు మీ స్కిన్. జిల్లా సహాయ కార్యదర్శి కాలేశ్వర్ మక్తల్ మండల అధ్యక్షుడు కర్ణ శీను , మండల ఉపాధ్యక్షులు లక్ష్మీనారాయణ తదితరులు ఉన్నారు.

వివక్షలేని సమాజ నిర్మాణానికి కృషి చేయాలి

- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు టీ.సాగర్ , సీపీఐ(ఎం) రాష్ట్ర నాయకులు వెంకట్రాములు
- సీపీఐ(ఎం) రాజకీయ శిక్షణ తరగతులు





నవ తెలంగాణ - నారాయణపేట

ప్రస్తుతం కుల, మత మూఢత్వంతో సమాజం సతమతమవుతుందని , వివక్ష లేని సమాజ నిర్మాణం కోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు టీ.సాగర్ , సీపీఐ(ఎం) రాష్ట్ర నాయకులు వెంకట్రాములు అన్నారు. ఆదివారం నారాయణపేట మండలంలోని కోట కొండ గ్రామంలో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో రాజకీయ శిక్షణ తరగతులు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా వారు కార్యకర్తలకు సామాజిక సమస్యలపై బోధించారు. ఉన్నతమైన సమాజ అభివృద్ధికి కులం, మతం, ప్రాంతం, లింగం ,తెగ , భాష, జాతి తదితర అంశాలు ఆటంకంగా ఉన్నాయని అన్నారు. అధికారం కోసం పాలక వర్గాలు అస్తిత్వ ఉద్యమాలను ఉపయోగించు కుంటున్నాయని అన్నారు. జిల్లా కార్యదర్శి వెంకట్రామా రెడ్డి మాట్లాడారు. అంతకుముందు నారాయణపేట మండల కార్యదర్శి గుండెగారి దస్తప్ప సీపీఐ(ఎం) పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఒక నిమిషం మౌనం పాటించి అమరులకు నివాళులర్పించారు. ఈ సమావేశాలలో కార్యకర్తలకు నాయకులకు ఆర్థిక, రాజకీయ, సామాజిక తదితర అంశాలపై కార్యకర్తలు నాయకులకు అవగాహన కల్పించనున్నారు. తరగతులకు సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గౌడ్ అధ్యక్షత వహించారు. సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గోపాల్, బలరాం, పుంజనూర్, అంజనేయులు బాలప్ప కాశప్ప శివకుమార్ హాజరయ్యారు.

సోనియా గాంధీ జీవిత చరిత్రను .. పాఠ్య పుస్తకాల్లో పొందుపరచాలని వినతి



మక్తల్ : మక్తల్ కేంద్రం లో తెలంగాణ ఆవీర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని తెలంగాణ కలను సహకారం చేసిన సోనియా గాంధీ జీవిత చరిత్రను పాఠ్య పుస్తకాల్లో పొందుపరచాలని మక్తల్ మున్సిపల్‌టౌన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు స్థానిక ఎమ్మెల్యే , తహసీల్దార్ లకు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ 60 ఏళ్ల తెలంగాణ కలను సాకరం చేసి తెలంగాణ రాష్ట్రం ఆవీర్భవించడానికి ఎంతో ధైర్యం చేసి పార్లమెంటు తలుపులు మూసి తెలంగాణ బిల్లును ఆమోదింపజేశారన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రజల ఆకాంక్షను గుర్తించి అమరవీరుల త్యాగాలను, ఆత్మ బలిదానాలను చల్లించి నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల కోరిక మేరకు.. ఈ రాష్ట్రం ఏర్పాటుకు చొరవ చూపిన తెగవ, సాహసం, తెలంగాణ జాతి ఎప్పటికీ మరువదు, రాబోవు రోజుల్లో తెలంగాణ రాష్ట్ర చరిత్రలో ఎప్పటికీ ఆ మహనీయురాలు నిలిచిపోయే విధంగా పాఠ్యపుస్తకాల్లో వారి జీవిత చరిత్రను పొందుపరిచే విధంగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టే విధంగా కార్యచరణ రూపొందించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని మక్తల్ మున్సిపల్ టౌన్ కాంగ్రెస్ పార్టీ పక్షాన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు , శ్రేణులు , కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

విద్యార్థులకు ఘన సన్మానం



నవతెలంగాణ - ధన్వాడ

పాతపల్లి గ్రామపంచాయతీ వద్ద పది, ఇంటర్మీడియట్‌లలో ఉత్తమ ఫలితాలు వచ్చిన విద్యార్థులకు గ్రామ రక్షణ కమిటీ ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామ రక్షణ కమిటీ సభ్యులు వై. నర్సిములు కుజు రత్ అలీ మాట్లాడుతూ గత సంవత్సరం జ్ఞాన యుద్ధం ప్రకటించడం జరిగిందని, అందులో భాగంగా రాష్ట్ర ఆవీర్భావ దినోత్సవ సందర్భంగా ఈ గ్రామంలోని పది, ఇంటర్మీడియట్, వివిధ యూనివర్సిటీలలో చదువుతున్న విద్యార్థులకు జ్ఞాన ప్రతీక అవార్డు ప్రదానం చేస్తూ శాలువాలతో సత్కరించారు. గ్రామంలో పదో తరగతిలో డీ జోగేష్ తండ్రి అంజప్ప 9.8/10. టీ. సుజాత తండ్రి టెంకా యల సంతోష్ 9.5/10. ఎం. శివశంకర్ తండ్రి తిమ్మప్ప 8.7/10. ఇంట ర్మీడియట్ సెకండ్ ఇయర్ యూ.జ్యోతి తండ్రి చిన్న బలప్ప ఎంపీసీ 970/1000. బీ. రేణుక తండ్రి జోగప్ప ఎంపీసీ 835/1000 డి. అఖిల తండ్రి అంజప బైపీసీ 730/1000 మార్కులు సాధించారు. అలాగే హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో చదువుతున్న సాయికుమార్. విద్యార్థులను శాలువాతో సన్మానించారు.. అనంతరం జ్ఞాన ప్రతీక అవార్డు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దల తెలుగు సాయప్ప, గ్రామ కార్యదర్శి కృష్ణారెడ్డి, స్పెషల్ ఆఫీసర్, హెడ్మాస్టర్, గ్రామ యువకులు, గ్రామస్తులు, విద్యార్థులు , యువకులు పాల్గొన్నారు.

అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయం

- కలెక్టర్ కోయ శ్రీహర్ష
- ఘనంగా తెలంగాణ దశాబ్ది సంబురాలు

నవ తెలంగాణ - నారాయణపేట

తెలంగాణ రాష్ట్ర సాధనలో అమరవీరుల త్యాగాలు మరువలేనివని నారాయణపేట జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా ఆదివారం నారాయణపేట జిల్లా కలెక్టరేట్ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన అమర వీరుల స్థూపం వద్ద కలెక్టర్ కోయ శ్రీహర్ష, ఎస్పీ యోగేష్ గౌతమ్ పూలమాలలు వేసి అమరవీరులకు శ్రద్ధాంజలి ఘటించారు. తెలంగాణ తల్లికి పూజలు నిర్వహించారు. అనంతరం కలెక్టర్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర సాధన కోసం సాగిన మహో ద్యమంలో పాలుపంచుకున్న వారందరికీ అభినందనలు తెలుపుతూ, ప్రాణత్యాగం చేసిన అమరులను స్మరిస్తూ నివాళులర్పించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడి 10 వసంతాలు పూర్తి చేసుకొని 11 వ వసంతంలోకి అడుగిడుతూ ఉత్సా హ పూరిత వాతా వరణంలో వేడుకలు జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉంద న్నారు. ఈ సందర్భంగా అమ రుల ఆశయాలు, ఆకాంక్షల మేరకు.. రాష్ట్రాన్ని, జిల్లాను అభి వృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు, జిల్లా సర్వతో ముఖాభి వృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు. ఇటీవల జరిగిన శాస నసభ, లోక్‌సభ ఎన్నికలు జిల్లాలో ప్రశాంత వాతావరణంలో, సజావుగా నిర్వహిం చుటలో, అధిక సంఖ్యలో ప్రజలు తమ ఓటు హక్కును వినియో గించు కొనుటలో జిల్లా యంత్రాంగానికి సహకరి ంచిన అధికారులు, ప్రజాప్రతినిధులు అన్ని స్థా యిల ఉద్యోగులకు ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్ర మంలో జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, అడిషనల్ ఎస్పీ నాగేంద్రుడు, ఆర్డీవో మధు మోహన్, డీఎస్పీ ఎన్.లింగయ్య, జెడ్పీ సీఈవో జ్యోతి, డీఆర్డీఏ రాజేశ్వరి, బీసీ సంక్షేమ అధికారి కృష్ణమాచారి, డీపీఆర్ఓ ఎం.ఏ. రషీద్, కలెక్టరేట్ ఏవో నర్సింగరావు, అన్ని శాఖల జిల్లా అధికారులు, సీఐలు, మున్సిపల్ కమిషనర్లు, తహసీల్దార్లు, ఎంపీడీవోలు, ఎస్ఐలు, ఉద్యోగులు, జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారు.

ఎస్పీ కార్యాలయంలో..

తెలంగాణ ఆవీర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఎస్పీ యోగేష్ గౌతమ్ జాతీయ జండాను ఆవిష్కరించారు. అనంతరం ఎస్పీ జిల్లా ప్రజలకు, పోలీస్ అధికారులు, సిబ్బందికి తెలంగాణ ఆవీర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ తెలంగాణ ఎన్నో పోరాటాల ఫలితంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నుంచి తెలంగాణ రాష్ట్రం ఏర్పడి 10 సంవత్సరాలు పూర్తయిందని అన్నారు. సమాజంలో శాంతియుత వాతావరణం ఉన్నప్పుడే సమాజ అభివృద్ధి వేగవంతం అవుతుందన్నారు. ప్రస్తుతం అన్ని రంగాల్లోతెలంగాణ అభివృద్ధి చెందు తుందని, తెలంగాణ ఏర్పడిన తర్వాత అనేక రకాల వసతులు నీళు ,,నిధులు, నియమకాలు, పోలీస్ శాఖలో నూతన వాహనాలతో పాటు, కొత్త పోలీస్ భవనాలు సమకూర్చుకోవడం జరిగిందని, ప్రస్తుతం ఆధునిక టెక్నాలజీ పెరిగిందని సాంకేతికంగా భారతదేశంలోనే తెలంగాణ పోలీస్ నెంబర్ వన్ గా ఎదిగిందని, ఇవన్నీ రాష్ట్రం ఏర్పడిన తర్వాత సమకూర్చుకోవడం జరిగిందని అన్నారు. కావునా తెలంగాణ రాష్ట్రం ఎందరో మహానుభావుల త్యాగల ఫలితంగా తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని వారి అందరిని స్మరించుకుంటూ మన కర్తవ్యం అని తెలిపారు. పోలీసులు వృత్తి దైవంగా భావించి పనిచేయాలని సంఘ విద్రోహుల పట్ల కఠినంగా ఉంటూ, సాధారణ ప్రజలకు భరోసా కల్పిస్తూ ఎలాంటి వివక్ష లేకుండా ప్రజలందరికీ ఒకే రకమైన సేవలు అందించాలి అన్నారు. అధికారులు మరియు సిబ్బంది క్రమశిక్షణతో మరింత బాధ్యతతో పని చేసి జిల్లా ప్రజలకు మరింత మెరుగైన సేవలను అందిస్తూ పోలీసుశాఖకు మంచి పేరు తీసుకరావాలని ఎస్పీ కోరారు. అనంతరం పోలీస్ అధికారులు సిబ్బందికి మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ లు (డిఎఆర్) నాగేంద్రుడు, రియాజ్ హూల్ హక్, డీఎస్పీలు ఎన్. లింగయ్య, మహేష్, సిఐ లు శివ శంకర్, చంద్ర శేఖర్, ఎస్బి సిఐ రమ్ లాల్, ఆర్ఐ నరసింహ, ఏపిపి సురేష్, ఎస్ఐ లు, పోలీసు సిబ్బంది మొదలగు వారు పాల్గొన్నారు.

అమర వీరుల త్యాగ ఫలితమే..

తెలంగాణ రాష్ట్ర ఆవీర్భావం : జెడ్పీ చైర్ పర్సన్

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ అవరణలో జాతీయ పతాకాన్ని జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ కలాల్ వనజ ఆంజనేయులుగౌడ్ ఎగరవేశారు. అనంతరం జెడ్పీ చైర్ పర్సన్ మాట్లాడుతూ ఎందరో అమరవీరుల త్యాగ ఫలితమే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని అన్నారు. వారిని స్మరించుకోవడం మన కర్తవ్యం అన్నారు. అమరవీరుల త్యాగ ఫలితమే 10వ తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం జరుపుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్ పర్సన్ సురేఖ, నారాయణపేట జెడ్పీటీసీ అంజలి, రాములు ముదిరాజ్, మద్దూర్ జెడ్పీటీసీ రఘుపతి రెడ్డి, ఊట్కూర్ జెడ్పీటీసీ అశోక్ గౌడ్, జిల్లా పరిషత్ సీఈఓ జ్యోతి, వెటర్నరీ, ఫిషరీస్‌అధికారులు , ఉద్యోగులు పాల్గొన్నారు.

న్యాయ సేవసంస్థ ఆధ్వర్యంలో ..

నారాయణపేట జిల్లా న్యాయ సేవ సంస్థ ఆధ్వర్యంలో తెలంగాణ ఆవీర్భావ దినోత్సవాన్ని ప్రధాన న్యాయమూర్తి మహమ్మద్ అబ్దుల్ రఫీ నేతృత్వంలో ఘనంగా నిర్వహించారు. మహనీయులను స్మరించుకుంటు పూలమాలలూ వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ లక్షలాది మంది పోరాటం, నిరసనలు, ప్రదర్శనలు, ఉద్యమాల సుదీర్ఘ ప్రయాణం తర్వాత జూన్ 2, 2014న తెలంగాణ రాష్ట్రం అధికారికంగా ఏర్పడిందన్నారు. ఆవీర్భావ దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం జూన్ 2వ తేదీన ఎంతో ఉత్సాహంగా, గర్వంగా జరుపుకుంటున్నామని, జూన్ 2, 2014న తెలంగాణ రాష్ట్రం ఆవీర్భవించి, ఆ సమయంలో భారతదేశంలోని 29వ రాష్ట్రంగా అవతరించిందని చెప్పారు. తెలం గాణ ప్రజలకు జూన్ 2 క్యాలెండర్‌లోని తేదీ మాత్రమే కాదని, ఇది వారి సుదీర్ఘ పోరాటం, సాంస్కృతిక గుర్తింపు, ప్రత్యేక రాష్ట్రం కోసం వారి ఆకాంక్షల నెరవేర్చిన వేడుక అన్నారు. అయితే, 2019లో జమ్మూ కాశ్మీర్‌ను కేంద్ర పాలిత ప్రాంతాలుగా పునర్వ్యవస్థీకరించిన తర్వాత, భారతదేశంలో ఇప్పుడు 28 రాష్ట్రాలు ఉన్నాయని, ఈ పునర్వ్యవస్థీకరణ తెలంగాణ ఆవీర్భావ దినోత్సవానికి చారిత్రక ప్రాముఖ్యతను జోడించిందన్నారు. ఇది భారతదేశ రాజకీయ పరిపాలనా దృశ్యం డైనమిక్ స్వభావాన్ని హైలైట్ చేస్తుందన్నారు. ఈ మార్పులు ఉన్నప్పటికీ, తెలంగాణ ఏర్పాటు దాని ప్రజల నిరంతర డిమాండ్, ప్రజాస్వామ్య స్ఫూర్తిని ప్రతిబింబించే ఒక స్మారక సంఘటనగా నిలుస్తుందని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం రాష్ట్ర పౌరుల ప్రయాణం, విజయాలను గౌరవిస్తూ, వారి స్థితిస్థాపకత, సాంస్కృతిక వారసత్వాన్ని జరుపుకుంటుందన్నారు. ఈ సందర్భంగా నారాయణపేట జిల్లాలో మరొక మేజిస్ట్రేట్ కోర్టు మక్తల్ పట్టణంలో త్వరలో రాబోతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యాయమూర్తులు సీనియర్ సివిల్ జడ్జీ జీ. శ్రీనివాస్, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జీ సయ్యద్ జకియాసుల్తానా , బారసోసియేషన్ మెంబర్స్, న్యాయ వాదులు, పోలీస్ సిబ్బంది, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

డీపీఆర్‌ఓ కార్యాలయంలో..

జిల్లా కేంద్రంలోని పౌర సంబంధాల సమాచార శాఖ (డీపీఆర్‌ఓ) కార్యాల యంలో తెలంగాణ రాష్ట్ర ఆవీర్భావ దశాబ్ది వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యాలయ ఆవరణలో డీపీఆర్‌ఓ ఎం.ఏ. రషీద్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం కార్యాలయ సిబ్బంది మిఠాయిలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లాకు చెందిన జర్నలిస్టులు, టీ డబ్ల్యూ జె ఎఫ్ జిల్లా అధ్యక్షులు దుబాయ్ వెంకట్రాములు, నారాయణరెడ్డి, ఆనంద్ కుమార్ గౌడ్, వడ్ల నరేందర్, రఘు గణప, సంజీవ్ ప్రకాష్, మహమ్మద్ గౌస్, నక్క శ్రీనివాస్, సురేష్, లక్ష్మణ్, నవీన్ కుమార్, యాద్గిర్ ప్రవీణ్ కుమార్, అశోక్, డీపీఆర్‌ఓ కార్యాలయ సిబ్బంది, కళాజాత బృందం సభ్యులు పాల్గొన్నారు.

జాజాపూర్ జెడ్పీహెచ్‌ఎస్‌లో..

నారాయణపేట మండల పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జాజాపూర్‌లో తెలంగాణ రాష్ట్ర ఆవీర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు బిజీ కనకప్ప జాతీయ జెం డా ఎగరవేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎందరో విద్యార్థుల పోరాటం, అమరుల త్యాగ ఫలితంగా తెలం గాణ సిద్ధించిందని అన్నారు. తెలంగాణ ఏర్పడి పది సంవత్సరంలో పూర్తయిందని అమరుల త్యాగ ఫలితంగా నేడు తెలంగాణ రాష్ట్రం లో స్వచ్ఛగా మన పాలనను మనం సాగిస్తున్నామని అన్నారు. తెలంగాణ కోసం అమరులైన వారిని అమరులను మనమందరం స్మరించుకోవడం మన కర్తవ్యం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాధవి, విజ య్ కుమార్, మధుసూదన్ రావు, హెచ్. భాను ప్రకాష్, లక్ష్మణ్, నిర్మల, సురేఖ, కృష్ణవేణి, మాణిక్యప్ప, ఆశప్ప పాల్గొన్నారు.

అమర వీరులకు ఘన నివాళి ..

నవతెలంగాణ - మక్తల్

తెలంగాణ ఆవీర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో అమరవీరుల స్థూపం ఏర్పాటు చేసి ఘనంగా నివాళులర్పించారు. తెలంగాణ ఆవీర్భావ దినోత్సవం ఉద్దేశించి పలువురు నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో మక్తల్ ప్రాంత ప్రజల పోరాటం ఎన్నటికీ మరువలేనిదని అన్నారు. తెలంగాణ రాష్ట్రం సాధన ఉద్యమంలో విద్యార్థుల త్యాగాలు వెలక ట్టలేనివి, త్యాగాల పునాదులపై ఏర్పడ్డ తెలంగాణ రాష్ట్రంలో గత ప్రభుత్వం అనేకమంది ఉద్యమకారులపై అక్రమ కేసులు పెట్టి అణిచివేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఏ లక్ష్యసాధన కోసం అయితే పోరాటం చేసాము ఆ లక్ష్యం ఇంకా పరిపూర్తి కాలేదని, ప్రజాస్వామ్య తెలంగాణ ద్వారానే పేద, అట్టడుగు వర్గాలకు న్యాయం దక్కుతుందని అన్నారు. ఆ వైపు పోరాటం చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. గత ప్రభుత్వ నమోదు చేసిన అక్రమ కేసులను ఎత్తివే యాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుడు మద్దిలేటి, బీసీ ఐక్యవేదిక రామాంజనేయులు గౌడ్, రంగప్ప, డీటీఎఫ్ నాయకులు సూర్య చంద్ర, కేఎన్‌పీఎస్ లింగన్న, జుట్ల రాములు, మొగులప్ప , కరైమ్ అంజప్ప, పాలెం వెంకటయ్య, బండారి చంద్రశేఖర్, కరైమ్ హనుమంతు, పోలప్ప, బండారి శేఖర్, బేగరి సురేష్, తల్వార్ నరేష్, బండారి ఆనంద్, కర్నే రవి కుమార్, బిల్డర్ తాయప్ప, సురేష్, గొల్లపల్లినారాయణ, వెంకటేష్, రవి కుమార్, వివిధ రాజకీయ పార్టీల, ప్రజాసంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

తహసీల్దార్ కార్యాలయంలో..

తెలంగాణ ఆవిర్భవించి 10 సంవత్సరాకు పూర్తి చేసుకొని, 11వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా "మక్తల్ మండల తహసీల్దార్ కార్యాలయం, నారాయణపేట మలుపు దగ్గర" ఏర్పాటు చేసిన జెండా ఆవిష్కరణ కార్యక్రమాలకు ముఖ్య అతిథులుగా విచ్చేసిన మక్తల్ నియోజకవర్గ శాసనసభ్యులు వాకిటి శ్రీహరి చిన్నారులకు బహుమతులను ప్రదానం చేశారు. మిఠాయి పంచుకుని సంబురాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు , కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.













బీఆర్ఎస్ ఆధ్వర్యంలో..

నవ తెలంగాణ - ధన్వాడ

ధన్వాడమెయిన్ రోడ్డుపై బీఆర్ఎస్ నాయకులు మండల నలుమూల నుంచి బాణాసంచాలు కాలుస్తూ తెలంగాణ రాష్ట్రం తెచ్చిన తమ ప్రియతమ నాయకుడు కేసీఆర్ మళ్లీ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిగా రావాలని ఆకాంక్షించారు.తెలంగాణ అమరవీరులకు జోహార్లు అర్పించారు. ఈ యొక్క కార్యక్రమంలో ఎంపిటిసి సుధీర్ రావు రాములు ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొని తెలంగాణ ఆవీర్భావ శుభాకాంక్షలు తెలిపారు.

ఘనంగా ఆవీర్భావ దినోత్సవం

నవ తెలంగాణ - ఊట్కూర్

మండల పరిధిలోని 23 గ్రామపంచాయతీలోని ప్రభుత్వ కార్యాలయలలో గ్రామపంచాయతీ భవనలు పాఠశాలల ఆవరణలో అధికారుల బృందం ఉపాధ్యాయుల బృందం జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఆయా కార్యక్రమాల్లో ఎంపీడీవో ధనంజయగౌడ్ ఎంఈఓ వెంకటయ్య , పీఏసీఎస్ చైర్మన్ చైర్మన్ బాల్ రెడ్డి, ప్రా థమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయం సి బ్బంది మండ లంలోని ఆయా గ్రామాల తాజా మాజీ ప్రజా ప్రతినిధులు సూర్య ప్రకాశ్ రెడ్డి మాలి పటేల్ రవీందర్ రెడ్డి ఆయా ప్రభుత్వ కార్యాలయలలో అధికారులు ఉపాధ్యాయుల పాల్గొన్నారు





నవీన్ రెడ్డి గెలుపునకు కృషి చేసిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు



- మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ జీ. నరసింహా గౌడ్

మక్తల్ : మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లా ఎమ్మెల్సీ స్థానిక సంస్థల ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్ బలపరిచిన నవీన్ కుమార్ రెడ్డిని గెలుపు కోసం కృషి చేసిన ప్రతి బీఆర్ఎస్ ప్రజా ప్రతినిధులకు మక్తల్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పీ నరసింహగౌడ్ ఆదివారం ఒక ప్రకటనలో ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ ఈ గెలుపుతో పొంగిపోకుండా భవిష్యత్తులో జరిగే స్థానిక సంస్థ ఎన్నికలకు ప్రతి కార్యకర్త సిద్ధం కావాలని కోరారు. బీఆర్ఎస్ శ్రేణులు గెలుపోటములను సహజంగా తీసుకోవాలన్నారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షలు నెరవేర్చడం కోసం బీఆర్ఎస్ పార్టీ స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు డబ్బులకు అమ్ముడుపోరని, తెలంగాణ ప్రజల ఆకాంక్షల వైపే నిలబడతారని ఈ ఎమ్మెల్సీ ఎన్నిక రుజువు చేసిందని చెప్పారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీగా ఎన్నికైన నవీన్ కుమార్ రెడ్డికి ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు.

బీఆర్ఎస్ శ్రేణుల సంబురాలు



నవతెలంగాణ - ధరూర్

ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల ఫలితాలలో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసిన నవీన్ కుమార్ రెడ్డి 111 ఓట్ల మెజార్టీతో గెలుపొందిన సందర్భంగా గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి క్రియాశీలకంగా ప్రత్యేకంగా అధిష్టానంతో ఒప్పించి నవీన్ కుమార్ రెడ్డికి టికెట్టు ఇప్పించే నుంచి గెలుపొందే వరకు తన బుజా స్తంభాలపై వేసుకొని నవీన్ కుమార్ రెడ్డి గెలుపు కోసం కృషి చేసిన గద్వాల ఎమ్మెల్యేకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా స్థానిక సంస్థలు ఓటు వేసిన ప్రజాప్రతినిధులకు ప్రతి ఒక్కరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ధరూర్ మండల కేంద్రంలో బాణాసంచా కాల్చి, మిఠాయిలు పంచి విజయోత్సవ సంబురాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి, నాయకులు , కార్యకర్తలు , యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

అంబరాన్నంటిన.. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ సంబురాలు

నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో ఆదివారం తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు అంబరాన్ని అంటాయి. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన కలెక్టర్ బీ.ఎం. సంతోష్ పోలీసులు గౌరవ వందనంతో జిల్లా యంత్రాంగం తరపున ఘన స్వాగతం పలికారు. అనంతరం కలెక్టర్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లాలో అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు, సాధించిన ప్రగతిపై కలెక్టర్ తన ప్రసంగంలో వివరించారు. తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించి నేటితో పదేండ్లు నిండాయని, ఆదివారం జిల్లాలో దశాబ్ది వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగిందని తెలిపారు. రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి దిశగా పయనిస్తుందని తెలిపారు. డిసెంబర్ 28 నుండి జనవరి 6 వరకు ప్రజా పాలనా కార్యక్రమం నిర్వహించి 48 గంటల్లోనే మహాలక్ష్మి పథకాన్ని అమలు చేసిందన్నారు. ఆరు గ్యారంటీల్లో భాగంగా ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సదుపాయం కల్పించడం జరిగిందని, ఆరోగ్య శ్రీ పరిమితిని రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు రాష్ట్ర ప్రభుత్వం పెంచిందని అన్నారు. ఉచిత గృహ విద్యుత్తును అందించే గృహ జ్యోతి పథకాన్ని, మహాలక్ష్మి పథకంలో భాగంగా రూ.500 లకు గ్యాస్ సిలిండర్ పథకం, 29,384 ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేయడం జరిగిందని తెలిపారు. నిరుద్యోగ నిర్మూలనకు రాష్ట్ర ప్రభుత్వం గ్రూప్-1, 2, 3, 4 నియామకాలపై దృష్టి సాధించిందన్నారు. త్వరలోనే గ్రూప్ 1 పరీక్ష నిర్వహణకు జిల్లాలో అన్ని ఏర్పాట్లు చేపట్టడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఖాళీగా ఉన్న 11,062 టీచర్ పోస్టుల భర్తీకి ప్రభుత్వం మెగా డీఎస్సీ నోటిఫికేషన్ జారీ చేసిందని తెలిపారు. యాసంగి పంటకు పెట్టుబడి సాయంగా ప్రభుత్వం రాష్ట్రంలోని రైతులందరికీ రైతు భరోసా నిధులు ఒక కోటి 57 లక్షల 51వేల ఎకరా లకు రూ.7,625 కోట్ల నిధులను విడుదల చేసిందని, ప్రభుత్వ పాఠశాలలను ఆదర్శ పాఠశాలలుగా తీర్చిదిద్దేందుకు అన్ని పాఠశాలల్లో అమ్మ ఆదర్శ కమిటీలు ఏర్పాటు చేసిందన్నారు. పాఠశాలల ప్రారంభానికి ముందే రాష్ట్రమంతటా బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించి బడిలో చదివే పిల్లల తల్లుల భాగస్వామ్యాన్ని పెంచటం ద్వారా విద్యార్థుల నమోదు శాతం పెంచేందుకు కృషి చేయడం జరుగుతుందని అన్నారు. పాఠశాలల్లో విద్యార్థులకు అవసరమైన ఏక రూప దుస్తుల పనులన్నీ గ్రామాల్లో గల స్వయం సహాయక సంఘాలతో చేయించి పాఠశాలలో పున:ప్రారంభం లోపు అందించడం జరుగుతుందన్నారు. దీంతో జిల్లాలోని స్వయం సహాయక సంఘాల మహిళలుకు ఆర్థిక చేయుతను అందించే కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా తెలంగాణ అమరవీరుల కుటుంబ సభ్యులను ఘనంగా సన్మానించారు. అంతకు ముందు స్మృతి వనంలోని అమరవీరుల స్మారక స్థూపానికి ,జిల్లా కేంద్రంలోని పాత బస్టాండ్ వద్ద గల 1969 తొలి దశ తెలంగాణ ఉద్యమములో తమ ప్రాణాలర్పించిన పాస్యం సర్వ రెడ్డి, కొట్టం వేణుగోపాల్ అమరవీరులకు జిల్లా కలెక్టర్ , ఎస్పీ ఘనంగా నివాళులర్పించారు. ఈ వేడుకల్లో జిల్లా పరిషత్ చైర్పర్సన్ సరిత , ఎస్పీ రితిరాజ్, అదనపు కలెక్టర్ అపూర్వ చౌహాన్, ఆర్ డీ ఓ రామ్ చందర్, కలెక్టర్ కార్యాలయం పరిపాలన అధికారి వీర బద్రప్ప , వివిధ శాఖల అధికారులు, పుర ప్రముఖులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఎస్పీ కార్యాలయంలో ..

తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఎస్పీరితిరాజ్ జిల్లా ఎస్పీ కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఎస్పీ జిల్లా ప్రజలకు, పోలీస్ అధికారులు, సిబ్బందికి తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. శాంతియుత వాతావరణం ఉన్నప్పుడే అభివృద్ధి వేగవంతం అవుతుందన్నారు. సంఘ విద్రోహక శక్తుల పట్ల కఠినంగా ఉంటూ, సామాన్య ప్రజలలో భరోసా కల్పిస్తూ, ఎలాంటి వివక్ష లేకుండా ప్రజలందరికీ ఒకే రకమైన సేవలు అందిస్తునామని అన్నారు. అధికారులు, సిబ్బంది మరింత బాధ్యతతో పనిచేసి జిల్లా ప్రజలకు మరింత మెరుగైన సేవలను అందిస్తూ పోలీసుశాఖకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. అనంతరం గత సంవత్సరం లో రాష్ట్ర స్థాయి లో సేవ పతకంలు పొందిన ఏ ఆర్ ఎస్ఐ ఆర్. పుల్లన్న, హెడ్ కానిస్టేబుల్స్ బోయ కృష్ణుడు, భాస్కర్, హుస్సేన్, ఎన్. వీరన్న ఎన్. విజయ భాస్కర్ రాజు, టీ.జ్యోతి ప్రకాష్, ఏ. ఆర్ హెడ్ కానిస్టేబుల్స్ జి.కృష్ణయ్య, లక్ష్మీనారాయణ, లకు ఎస్పీ మెడల్స్‌ను అందజేశారు. ఈ కార్యక్రమంలో సాయుధ దళ డీ.ఎస్పీ నరేందర్ రావ్, ఎస్బీ ఇన్స్పెక్టర్ జమ్ములప్ప, సీసీ ఎస్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర రెడ్డి, అర్ ఐ వెంకటేష్ , ఎస్సై లు, పోలీస్ కార్యాలయ అధికారులు,పోలీస్ సిబ్బంది, భరోసా సిబ్బంది మరియు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ - ధరూర్

జోగులాంబ గద్వాల్ జిల్లా ధరూర్ మండల కార్యాలయం లో రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను ఎగురవేసి తెలంగాణ కోసం అమ రులైన అమరుల త్యాగాలను స్మరించుకుంటూ ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ధరూర్ మండలం పంచాయితీ సెక్రటరీ రాధాకృష్ణ రెడ్డి, కాంగ్రెస్‌నాయకులు శ్రీకాంత్ రెడ్డి, ర్యాలంపాడు నరేందర్ రెడ్డి, రాజారెడ్డి, మాజీ ఎంపీటీసీ దుబ్బన్నమాజీ జెడ్పీటీసీ కరెన్నా, జాకీర్, ఉపసర్పంచ్ సవారాన్న, రామిరెడ్డి, దేవాన్న, నాగన్న, వెంకటేష్, ధరూర్ మండలం కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నవ తెలంగాణ - గట్టు

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవంను గట్టు మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాలలోని మండల కేంద్రంలోని తహసీల్దార్, మండల పరిషత్ కార్యాలయం, కేజీబీవీ, పోలీస్ స్టేషన్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, విద్యుత్ సబ్‌స్టేషన్, మండల మహిళా సమైక్య భవనం తోపాటు గ్రామాలలోని పాఠశాలలు, పంచాయతీ కార్యాలయాలలో జాతీయ జెండాను ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సరిత రాణి , ఎంపీపీ విజయ్ కుమార్, జెడ్పీటీసీ బస్సు శ్యామల హనుమంత నాయుడు, ఎస్ఐ రామకృష్ణ, ఎంపీటీసీలు , పంచాయతీ కార్యదర్శులు ,పాఠశాల ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

నవ తెలంగాణ - అలంపూర్

తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని అలంపూర్ పట్టణంలో ఘనంగా నిర్వహించారు. అలంపూర్ పట్టణంలోని జూనియర్ సివిల్ జడ్జీ కోర్టు నందు జూనియర్ సివిల్ జడ్జీ కమలాపురం కవిత జాతీయ జెండాను ఆవిష్కరించారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ మంజుల, మున్సిపల్ కార్యాలయంలో చైర్మన్ మనోరమవెంకటేష్, మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ బేగంగోకారి, పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ నాగరాజు, ఎమ్మార్సీ భవణం వద్ద ఎంఈఓ అశోక్ కుమార్, ఆయా ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారులు జాతీయ జెండాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఇస్మాయిల్, గోకారి, కోర్టు నందు న్యాయవాదులు శ్రీధర్ రెడ్డి, తిమ్మారెడ్డి, వెంకట్రాములు, సునీల్ కుమార్, అబ్రోజ్, మధు, కోర్టు సూపరెడ్డెంట్ వీర వసంతుడు, జూనియర్ అసిస్టెంట్ చిన్న రాజు, శర్మ లోక్ అదాలత్ సాయితేజ, పురేందర్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ - ఉండవల్లి

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను అధికారులు ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని పంచాయతీ కార్యాలయంలో జాతీయ జెండా ఆవిష్కరణ అనంతరం తెలంగాణ గీతాన్ని ఆలపించారు. ప్రభుత్వ పాఠశాలలోనూ ఉపాధ్యాయులు జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించి వేడుకలను జయప్రదం చేశారు. ఎన్నికల కోడ్ అమల్లో ఉండడంతో ఎటువంటి ఉపన్యాసాలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టకుండా ప్రశాంత వాతావరణంలో వేడుకలను నిర్వహించారు. దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా రాష్ట్రం ఏర్పడి తెలంగాణ ప్రజలు గుర్తుండేలా ఆవిష్కరణలో భాగంగా కార్యక్రమాన్ని స్థానికులు పాల్గొని కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ వెంకట్రావు , అభివృద్ధి అధికారి జవాన్ ఆ మండల శాఖ అధికారులు పాల్గొన్నారు.

మనపాడులో..

మనపాడు మండలంలోని అధికారులు, మాజీ ప్రతినిధులు తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ కార్యాల్లోనూ గ్రామపంచాయతీ పరిధిలోని జెండాను ఆవిష్కరించి తెలంగాణ గీతాన్ని ఆలపించారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు పంచాయతీ కార్యదర్శులు పోలీస్ శాఖ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నవతెలంగాణ - అయిజ

అయిజ పట్టణ కేంద్రంలో పాతబస్ స్టాండ్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా.. ఏర్పాటు చేసిన అవతరణ వేడుకలలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం జరిగి దశాబ్ద కాలం అయిన సందర్భంగా తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన ఏ. ఐ. సీసీ . అగ్రనేత సోనియా గాంధీ చిత్రపటానికి క్షీరాభిషేకం చేసి, జాతీయ జెండాను ఎగుర వేసి సంబురాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో... జిల్లా ఎస్. సి. సెల్ అధ్యక్షులు మద్దిలేటి, జిల్లా లీగల్ సెల్ అధ్యక్షులు సురేష్ గౌడ్.,జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివుడు, ఎస్. టీ. సెల్ జిల్లా కార్యదర్శి వై. శివ, మహిళా అధ్యక్షురాలు సులోచనమ్మ పట్టణ ఉపాధ్యక్షులు కృష్ణారెడ్డి,బీసీ సెల్ అధ్యక్షులు బస్వరాజు, మైనారిటీ సెల్ అధ్య క్షులు షాలి, ఎస్. సీ. సెల్ అధ్యక్షులు ముక్కెరన్న, పట్టణ ప్రధాన కార్యదర్శి ఎం. నజీర్ అహ్మద్,రవీంద్ర,రాజు నారాయణ,టి. చెన్నప్ప, టి. నర్సింహులు, చంటి, దూద్ పాషా, పరమేష్, చిన్న, ఈరేష, గోవింద్, రజాక్,తాయప్ప, కృష్ణ, రఘు, వీరేష్,అంజి,అబ్దుల్లా, సుందర్, బాలరాజు,మాల శివరాజ్, సోడా హనీఫ్, నర్సింహా ఆచారి,భూపతి గౌడ్, తిరుమలేష్ ఆచారి,పౌలు, హరిజన ఈరన్న... తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

అయిజ మునిసిపాలిటీలో..

అయిజ మున్సిపాలిటీ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనం నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించారు. మునిసిపాలిటీ చైర్మన్ చిన్నదేవన్న, వైస్ చైర్మన్ మాల నరసింహులు భారత రాజ్యాంగ పితామహుడు డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్ ,తెలంగాణ కోసం పోరాటం చేసిన ఉద్యమకారులు ప్రొఫెసర్ జయశంకర్ , తెలంగాణ తల్లి చిత్రపటాలకు పూలమాలవేసి నివాళులర్పించారు. మున్సిపాలిటీ చైర్మన్, వైస్ చైర్మన్‌లు మాట్లాడుతూ అమరవీరుల త్యాగాలు , పోరాటం వల్ల తెలంగాణ రాష్ట్రం వచ్చిందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అయిజ మున్సిపాలిటీ కమిషనర్ సత్య బాబు, ఏ.ఈ గోపాల్, కౌన్సిలర్స్ సీఎం సురేష్, శశికళ, నాగమ్మ చాకలి నరసింహులు, శ్రీరాములు, ఆంజనేయులు, పూజారి వెంకటేష్, బీ ఆర్ ఎస్ నాయకులు చాకలి హుస్సేన్ , ఎండీ ఖాజా, చందు, బీ ఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు , అభిమానులు ప్రజలు, మునిసిపాలిటీ కార్యాలయ సిబ్బంది తదతరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ - మరికల్

మరికల్ మండల కేంద్రంలో తెలంగాణ దశాబ్ది ఉత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మొదట సీఐ కార్యాలయం, ఎస్ఐ కార్యాలయం వద్ద సీఐ రాజేందర్రెడ్డి ఎస్ఐ మురళి జెండాను ఆవిష్కరించారు. ఎంపీడీవో పావని, ఎంపీడీవో కార్యాల సిబ్బంది జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ సునీత కార్యాల సిబ్బంది జెండా ఆవిష్కరణ చేశారు. పలు ప్రభుత్వ కార్యాలయంలో తెలంగాణ ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. మరికల్, యువక మండలి కార్యాలయం, గ్రంథాలయ కార్యాలయం, జెడ్.పీ.హెచ్.ఎస్ బాలుర, జెడ్పీహెచ్ఎస్ బాలికల, ఉర్దూ మీడియం, వివిధ పాఠశాలల వద్ద మరికల్ మండల పరిధిలో గల వివిధ గ్రామాలలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జాతీయ జెండా ను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆవిర్భావం కోసం పోరాడిన అమరుల త్యాగాలను గుర్తు చేసుకుంటూ నినాదాలు చేస్తూ, ఆ నాటి అమరుల త్యాగాలు ఈనాడు ప్రత్యేక తెలంగాణ ఏర్పాటుకు దోహదపడిందని గుర్తు చేసుకుంటూ చాలా గొప్పగా ఈ దశాబ్ది ఉత్సవాలను మండలం ప్రభుత్వ కార్యాలయాల్లో , ప్రభుత్వ పాఠశాలలో అంగన్వాడీ కేంద్రాల్లో, గ్రామపంచాయతీ యందు స్పెషల్ ఆఫీసర్, గ్రామ పంచాయతీ సెక్రెటరీ, పంచాయతీ సిబ్బంది, జాతీయ జెండాను ఆవిష్కరించి ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.





















జిల్లా కమిటీ సమావేశాన్ని.. జయప్రదం చేయండి

- జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు గట్టు మారెన్న, రాజు



గట్టు : కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా కమిటీ సమావేశాన్ని ఈ నెల 6న (గురువారం) గద్వాల జిల్లా కేంద్రంలోని సీఐటీయూ కార్యాలయంలో ఉదయం 10 గంటలకు నిర్వహిస్తున్నట్లు ఆ సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు గట్టు మారెన్న, రాజు తెలిపారు. ఆదివారం గట్టు మండల కేంద్రంలోని కేవీపీఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జోగులాంబ గద్వాల జిల్లాలో దళితులు ఎదుర్కొంటున్న సమస్యలపై జిల్లా కమిటీలో చర్చించి భవిష్యత్ కార్యాచరణకు రూపకల్పన చేయడం జరుగుతుందన్నారు. ఎస్సీ కార్పొరేషన్ రుణాలు ఇవ్వాలని, దళిత బంధు దళితులందరికీ ఇవ్వాలని , స్మశానవాటిక స్థలాలు, ఇళ్ల స్థలాలు కేటాయించాలని , ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇవ్వాలని తదితర డిమాండ్ల పరిష్కారం కోసం ఈ నెల 6న జిల్లా కమిటీ సమావేశంలో చర్చించి రూపకల్పన చేస్తామని అన్నారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా సంఘం రాష్ట్ర అధ్యక్షులు జాన్ వెస్లీ హాజరుకానున్నట్లు తెలిపారు . జిల్లాలోని కేవీపీఎస్ జిల్లా కమిటీ సభ్యులు, ముఖ్య కార్యకర్తలు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో గట్టు మండల అధ్యక్ష, కార్యదర్శులు ఎం ఆంజనేయులు కర్రెప్ప తదితరులు పాల్గొన్నారు.

నాసిరకం విత్తనాలు విక్రయిస్తే చర్యలు

- మండల వ్యవసాయ అధికారి సుదర్శన్ గౌడ్, ఎస్ఐ నవీద్ ఖాన్



నవతెలంగాణ - మాగనూర్

నాసిరకం విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని క్రిష్ణ మండల ఎస్ఐ నవీద్ ఖాన్, మండల వ్యవసాయ అధికారి సుదర్శన్ గౌడ్‌లు హెచ్చరించారు. ఆదివారం మాగనూరు మండల కేంద్రంలో మాగనూర్ రైతు వేదికలో కృష్ణ మరియు మాగనూరు మండలాలకు సంబంధించిన వ్యవసాయ, పోలీసు శాఖ మరియు రెవెన్యూ శాఖల సంయుక్త ఆధ్వర్యంలో విత్తన డీలర్స్‌కు ఆదివారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాసిరకం విత్తనాలను విక్రయిస్తే కఠిన చర్యలతో పాటు పీడీ యాక్ట్ కేసులు నమోదు చేస్తామని అన్నారు. ఈ సందర్భంగా సమావేశంలో విత్తన డీలర్స్ కు విధిగా పాటించాల్సిన కొన్ని నియమాలను సూచించారు. షాప్ పేరు డోర్ నెంబర్ కనిపించే విధంగా ఉంచాలన్నారు. సీడ్ లైసెన్స్ కొనుగోలు దారులకు కనిపించేవిదంగా పెట్టా లన్నారు. ధరల పట్టిక రైతులకు కనిపించేవిదంగా ఏర్పాటు చేయాలని సూచించారు. బ్లాక్ మార్కెటింగ్ చేయరాదని హెచ్చరించారు. అలాగే నిషేధిత వితనాలైన బీ టీ -3 విత్తనాలు ఎవరైనా అమ్మితే పోలీస్, వ్యవ సాయ అధికారులకు తెలియజేయాలని కోరారు. కృష్ణ తహసీల్దార్ దయాకర్ రెడ్డి మాట్లాడుతూ రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా డీలర్లు విత్తనాలను అందుబాటులో ఉంచాలని సూచించారు. మాగనూరు తహసీ ల్దార్ సతీష్ మండలంలో ఎవరైనా లైసెన్స్ లేని వారు రైతులకు లూజ్ విత్తనాలు లేదా అధిక ధరలకు పత్తి విత్తనాలు అమ్మినట్లయితే సంబంధిత శాఖ అధికారులకు సమాచారం అందించాలని సూచించారు. గంటల తరబడి రైతులను షాపుల ముందు నిలబడేటట్టు చేయకూడదన్నారు. మండల వ్యవసాయ అధికారి సుదర్శన్ గౌడ్ మాట్లాడుతూ రాబోయే వాన కాలం సంబంధించి తహసీల్దార్, ఎస్ఐ , మండల వ్యవసాయ అధికారులు టాస్క్ ఫోర్స్ టీమ్స్‌గా ఏర్పడి వివిధ డీలర్ల షాపులను తనిఖీ చేయనున్నట్లు పేర్కొన్నారు. మండలంలోని డీలర్లు చట్ట ప్రకారం విత్తనాలు, ఎరువులను విక్రయించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాగనూరు మండల ఏఎస్ఐ , కృష్ణ , మాగనూరు మండలల ఏఈవోలు, విత్తన డీలర్లు తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ అంతరాయం

నవ తెలంగాణ - ఉండవల్లి

విద్యుత్ శాఖ పరిధిలో పనులు కొనసాగుతున్నందున అట్టి మరమ్మతుల పనులు, పోల్స్ ఎత్తివేత పనుల్లో అధికారులు నిమగ్నం కావ డంతో అలంపూర్ చౌరస్తా పరిధిలోని సబ్ స్టేషన్‌లోని గ్రామాలకు విద్యుత్ అంతరాయం ఏర్పడుతుందని విద్యుత్ శాఖ అధికారులు ఆది వారం ఒక ప్రకటనలో తెలిపారు. సోమవారం ఉదయం 7గంటల నుంచి 10 గంటల వరకు 33 లెవెన్ కె.వీ పరిధిలోని గ్రామ పంచా యతీలకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు అధికారులు తెలిపారు. నిరంతర విద్యుత్ కోసం పనులు పూర్తయిన అనంతరం విద్యుత్ సరఫరా చేయడం జరుగుతుందని తెలిపారు. రైతులు, విద్యుత్ వినియోగదారులందరూ విద్యుత్ అధికారులకు సహకరించాలని కోరారు.

బీఆర్ఎస్ గెలుపు కాంగ్రెస్‌కు చెంపపెట్టు

- గ్రంథాలయ మాజీ చైర్మన్ శాసం రామకృష్ణ



నవ తెలంగాణ - కోస్గి

మహబూబ్నగర్ ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గెలుపొందడం కాంగ్రెస్ కు చెంప పెట్టు లాంటిదని మాజీ గ్రంథాలయ చైర్మన్ శాసం రామకృష్ణ అన్నారు. ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థి నవీన్ కుమార్‌రెడ్డి గెలుపునకు సహకరించిన ఎంపీటీసీలు ,జెడ్పీటీసీలు, కౌన్సి లర్లకు కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సొంత జిల్లాలో 200 ఓట్ల మెజారిటీతో ఎమ్మెల్సీని గెలిపించుకుంటానని గతంలో ప్రకటన ఆచరణలో సాధ్యం కాలేదన్నారు. రేపు వచ్చే పార్లమెంట్ ఎన్నికల ఫలి తాల్లో 9 నుంచి 10 స్థానాలు బీ ఆర్ ఎస్ గెలుస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీని తెలంగాణ ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉందని, ఆ పార్టీని ప్రజలు చీకొడుతున్నారన్నారు . అమరవీరుల స్థూపం దగ్గర కంచ ఏర్పాటు సరైంది కాద న్నారు. అమరవీరుల స్తూపం తెలంగాణ ప్రజలని కాంగ్రెస్ గుర్తుంచు కోవాలన్నారు. తెలంగాణ ప్రజలు ఏమి కోరుకుంటారో తెలుసుకొని ప్రభుత్వం ప్రజా సమస్యలను తీర్చాలన్నారు. రేవంత్ రెడ్డి గతంలో సోనియా గాంధీని తెలంగాణ బలిదేవతన్నారు. ఇప్పుడు తెలంగాణ దేవత అని ఏ విధంగా అంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సోనియా గాంధీ వల్లనే 1200 మంది విద్యార్థులు చనిపోయారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ జనార్దన్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు వెంకట్ నరసింహులు, డీకే రాములు , సాయప్ప, పోచప్ప, సుభాష్ తదితరులు పాల్గొన్నారు.